TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 125 ISSUE NO : 125 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | ఆదివారం, అక్టోబర్ 12 2025 Sunday,october,12,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-




## నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

- మచాడతో ఫోన్‌లో మాట్లాడనని ట్రంప్ వెల్లడి
- ఆమె పోరాటానికి తన మద్దతు ఉంటుందని ప్రకటన

**వాషింగ్టన్, అక్టోబర్ 11:** ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ బహుమతి కోసం ట్రంప్ తహతహలాడిన విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ 'శాంతి' ఆశలపై నీళ్లు చల్లుతూ 2025 నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు, ప్రస్తు తం అజ్ఞాతంలో ఉన్న మరియా కొరీనా మచాడోకు నోబెల్ కమి టీ శుక్రవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో మిగతా2లో...

## వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక



- ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి
- ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
- జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
- సాగు వ్యవయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడ కుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయంపై మిగతా2లో...

## హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్



- 42శాతం బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం
- పార్టీ నేతలు, మంత్రులతో చర్చించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,అక్టోబర్11:** బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కి వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు ను స్టడీ చేసిన ప్రభుత్వం.. సీనియర్ కౌన్సిల్ తో సుప్రీంకోర్టు లో వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అభిషేక్ మను సింగ్వి తో పాటు సిద్దార్థ దవే.. రిజర్వేషన్ల పై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్ లతో వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు స్టే నేపథ్యంలో స్థానిక మిగతా2లో...

## ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

- కాలుష్య నియంత్రణ అధికారులతో పవన్ చర్చలు



**అమరావతి, అక్టోబర్ 11:** ఉప్పాడ మత్స్యకారులతో చర్చించిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య సమస్యలపై చర్యలకు ఉపక్రమి ంచారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ కల్యాణ్ ఇవాళ శనివారం మిగతా2లో...



## వాట్సాప్ లేకుంటే ఏమి...?

- 'అరట్టై' ఉపయోగించండి
- పిటిషనర్‌కు సుప్రీం సలహా

**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** వాట్సప్‌కు పోటీగా తీసుకొచ్చిన స్వదేశీ మెసేజింగ్ యాప్ "అరట్టై' పేరు ఇటీవల నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ దీని ప్రస్తావన మిగతా2లో...

## 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు



**హైదరాబాద్,అక్టోబర్11:** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేష న్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులు బాటు దొరుకుతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ మిగతా2లో...

## జూబ్లీహిల్స్ కోసం బిఆర్ఎస్ వార్ రూమ్



పార్టీ నేతలతో కెటిఆర్ టెలి కాన్ఫరెన్స్

**హైదరాబాద్,అక్టోబర్11:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ప్రతిపక్ష బీఆర్ఎస్ సీరియస్‌గా దృష్టి సారించింది. ఇందులో భాగంగా శనివారం ఉప ఎన్నిక ఇంఛార్జ్‌లతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ టెలీ కాన్ఫిరెన్స్ నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంపై ఇంచార్జ్‌లకు కేటీఆర్ దిశానిర్దేశర చేశారు. మరోవైపు బై ఎలక్షన్ కోసం వార్ రూం ఏర్పాటు చేస్తోంది బీఆర్ఎస్. వార్ నుంచే ఉప ఎన్నిక కార్యకలాపాలు నిర్వహించాలని నిర్ణయించిం ది. ఉప ఎన్నిక ప్రచారం, సభలు, ర్యాలీలకు బీఆర్ఎస్ ఎ÷–లాన్‌ను సిద్ధం చేస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రులు కేటీఆర్, మిగతా2లో...

## పదేళ్లలో కాళేశ్వరం కడితే.. మూడేళ్లకే కూలింది

- అయినా రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి
- కృష్ణాగోదావరి జలాల్లో రాజీపడేది లేదు
- ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం
- హరీష్ రావు అబద్ధాల ప్రచారంమానుకోవాలి
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్



2లో

## కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

- మేడారం కాంట్రాక్టుల విషయంలో రచ్చ
- వరంగల్‌లో వేలు పెడుతున్న పొంగులేటి
- మండిపడ్డ కొండా సురేఖ దంపతులు



2లో



2లో

## ఐపీఎస్ అధికారి సూసైడ్ కేసు..

- రోహ్‌తక్ ఎస్పీపై బదిలీ వేటు

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్‌ను నియమించేది ఎవరని ప్రశ్నించారు. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో చేయాల్సింది అంత చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఉదాసీనత వల్ల జీవో ఇచ్చారని దుయ్యబట్టారు.

## జూబ్లీహిల్స్ కోసం బిఆర్ఎస్ వార్ రూమ్

(మొదటి పేజీ తరువాయి)

హరీష్ రావు ర్యాలీలు నిర్వహించనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో బీఆర్ఎస్ ముందుకు వెళ్తోంది. కాగా.. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది.జూబ్లీహిల్స్‌లో మరోసారి గులాబీ పార్టీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ఉంది బీఆర్ఎస్. అందులో భాగంగానే జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పేరును ప్రకటించింది ఆ పార్టీ. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం బీఆర్ఎస్‌కు పెద్ద సవాల్ అనే చెప్పుకోవాలి. ఇప్పటికే ప్రచారాన్ని కూడా నిర్వహిస్తోంది. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తోంది. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకోవాలనే పట్టుదలతో బీఆర్ఎస్ ఉంది.నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగనుంది. నవంబర్ 14న కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈనెల (అక్టోబర్) 13న నోటిఫికేషన్ విడుదల కానుండగా.. అక్టోబర్ 21 నామినేషన్ దాఖలుకు చివరి తేదీ. అలాగే ఈనెల 22న నామినేషన్ల పరిశీలన జరుగనుంది.

## పదేళ్లలో కాలేశ్వరం కడితే..మూడేళ్లకే కూలింది

**హనుమకొండ,అక్టోబర్11:** తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉండి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదని మంత్రి వివరించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి జలాలను ఆంధ్రకు అప్ప జెప్పారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా నీటిని తాము కాపాడుకుంటామని తెలిపారు. తప్పుడు మాటల ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారంటూ హరీశ్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ కట్టిన ఏకైక కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ కూలిపోయిందని వ్యంగ్యంగా అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ తుమ్మిడిహెట్టి వద్ద తట్టెడు మట్టి ఎత్త లేదని విమర్శించారు. గోదావరి జలాల విషయంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట్లాడిన మాటలలో వాస్తవాలు ఏమి లేవని.. ఈ తరహా ప్రచారాన్ని మానుకోవా లంటూ ఆయనకు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు. అది కూడా మూడేళ్లకే కూలిందని మంత్రి ఉత్తమ్ అన్నారు.అవాస్తవాలు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెలే, మాజీ మంత్రి టి. హరీశ్ రావుకు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదంటూ హరీశ్ రావుకు ఆయన హితవు పలికారు. బనకచర్లపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అంతేకాదు.. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి పార్టీ వ్యతిరేకమని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు.

## 14న బిసి కులాల బంద్: కిషన్ రెడ్డి మద్దతు కోరిన కృష్ణయ్య

**హైదరాబాద్,అక్టోబర్11:** బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని

## కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

**వరంగల్,అక్టోబర్11:** మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మంత్రుల మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. వరంగల్ రాజకీయాలతోపాటు దేవాదాయ శాఖలో మంత్రి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నట్లు కొండా దంపతులు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి ఫోన్ చేసిన కొండా మురళి ఆయనకు ఫిర్యాదు చేశారు. పొంగులేటి తన సొంత కంపెనీకి పనులు ఇప్పించుకుంటున్నారని తెలిపారు. ఆయన వల్ల జిల్లాలో తాము ఇబ్బంది పడుతున్నామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లా రాజకీయాలను ఖర్గేకి వివరించారు. పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని కొండా దంపతులు పేర్కొన్నారు. కాగా, ఇటీవల మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి.. పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ జిల్లా రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోక్యం చేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ నేత కొండా మురళి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖలో పొంగులేటి జోక్యంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేశారు. మేడారం టెండర్ల వ్యవహారంపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పొంగులేటి సొంత కంపెనీకి పనులు ఇప్పించుకున్నారని అందులో ఆరోపించారు. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటు మీనాక్షి నటరాజన్‌కు సైతం కొండా మురళి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

**● హైదరాబాద్**

### వాతావరణ కేంద్రం వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్11:** తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తమిళనాడు తీరప్రాంతం, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని.. దక్షిణ ఒడిశా నుంచి ఏపీ తీర ప్రాంతం మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని చెప్పింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో.. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగు లాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మ హబూబాబాద్, వరం గల్, హను మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన

## నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

(మొదటి పేజీ తరువాయి)

శాంతి బహుమతి దక్కకపోవడంపై ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు మరియా కొరీనా మచాడోతో ఫోన్‌లో సంభాషించినట్లు తెలిపారు. 'కొరీనా మచాడోతో ఫోన్‌లో మాట్లాడాను. నా గౌరవార్థం దాన్ని స్వీకరించినట్లు ఆమె నాతో చెప్పారు. అలా అని ఆ బహుమతి నాకు ఇచ్చేయమని నేను అడగలేదు. విపత్తు సమయంలో వెనెజువెలాలోని ప్రజలకు ఆమె చాలా సాయం చేశారు. నేను ఆమెకు తోడున్నా. ఇకముందు కూడా ఉంటా' అని వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి మరియా కొరీనా మచాడోను వరించిన విషయం తెలిసిందే. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేసిన మచాడో వెనెజువెలా ఉక్కు మహిళగా కూడా పేరుపొందారు. టైమ్ మ్యాగజైన్ ప్రచురించిన ప్రపంచంలోని అత్యంత పలుకుబడిగల 100 మంది ప్రముఖుల జాబితాలో కూడా ఆమె చోటు దక్కించుకున్నారు. గత ఏడాది జరిగిన వెనెజువెలా పార్లమెంట్ ఎన్నికలలో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగి ప్రస్తుత అధ్యక్షుడు నికొలస్ మదురో గెలుపొందిన తర్వాత 58 ఏళ్ల మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ శాంతి బహుమతి దక్కడంపై మరియా కొరీనా స్పందిస్తూ.. 'స్వేచ్ఛ కోసం, ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న వెనెజువెలా ప్రజలందరికీ ఈ గుర్తింపు గొప్ప ప్రేరణ ఇస్తుంది. లక్ష్యసాధనలో విజయానికి చేరువలో ఉన్నాం.

## ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

## వాట్సాప్ లేకుంటే ఏమి...?

(మొదటి పేజీ తరువాయి)

వచ్చింది. వాట్సప్ ఖాతా పునరుద్ధరణకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అర్టటై వాడొచ్చు కదా అని సూచించింది. తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. సామాజిక మాధ్యమాలు ఇలా ఖాతాలను ఉన్నట్టుండి నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తంచేసింది. ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్ ఎందుకు వేశారని అడిగింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిస్తూ.. పిటిషనర్ ఓ పాలీ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. గత 10-12 ఏళ్లుగా వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారు. ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అయితే ఏంటీ? కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని ఉపయోగించొచ్చు కదా..! ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అర్టటై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండి. మేక్ ఇన్ ఇండియా! అని సూచించింది. ఈ పిటిషన్ హైకోర్టులో కూడా విచారణకు అర్హమైంది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది. కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.దేశీయ సంస్థ జోహో అభివృద్ధి చేసిన అర్టటైకి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఇప్పటికే కోటి మందికి పైగా దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నారు. అర్టటై అంటే తమిళంలో పిచ్చాపాటీ సంభాషణ అని అర్థం. ఈ యాప్ ద్వారా మెసేజ్‌లు, వాయిస్, వీడియో కాల్స్ చేసుకోవటానికి, మీటింగుల్లో పాల్గొనటానికి, స్టోరీలు, ఫొటోలు, డాక్యుమెంట్స్ షేర్ చేసుకోవచ్చు.

## ఐపీఎస్ అధికారి సూసైడ్ కేసు..

**● రోహతక్ ఎస్పీపై బదిలీ వేటు**

**చండీగఢ్, అక్టోబర్ 11:-** హర్యానా అదనపు డీజీపీ వై పూరన్ కుమార్ ఆత్మహత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రోహతక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాని ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఆయన స్థానంలో సురీందర్ సింగ్ భోరియాను నియమించింది. పూరన్ కుమార్ ఆత్మహత్యపై విమర్శలతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ కేసు విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు చండీగఢ్ పోలీస్ చీఫ్ సాగర్ ప్రీత్ హుడా ఇప్పటికే ప్రకటించారు. తన భర్త ఆత్మహత్యకు రాష్ట్ర డీజీపీ శత్రుజీత్ సింగ్ కపూర్, రోహతక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాలే కారణమని ఆరోపిస్తూ పూరన్ కుమార్ భార్య, ఐఏఎస్ అధికారి అన్మీత్ కుమార్ ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వం స్పందించాల్సి వచ్చింది. దీంతో వారిపై ఎఫ్ఐఆర్ నమోదైంది.

## హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయిచింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింగ్వి తదితరులు జూమ్ మీటింగ్ లో మాట్లాడారు. హైకోర్టు స్థానిక సంస్థలు ఎన్నికల నోటిఫికేషన్, జీవో 9 మీద స్టే ఇవ్వడంపై తదుపరి చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. జీవో 9 ని అమలు చేసేందుకు సుప్రీం కోర్ట్ తలుపు తట్టాలని నిర్ణయానికి వచ్చారు.ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ అన్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యం గా ముందుకెళ్తోంది. బీసీలకు రిజర్వేషన్లు విషయం తేల్చే వరకు స్థానిక ఎన్నికలకు వెళ్లబోమని ఇప్పటికే మంత్రులు చెప్పారు. మరో వైపు సుప్రీం తీర్పు ప్రకారం పాతపద్దతిలో అంటే.. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తెలిపింది. జీవో 9 పై మాత్రమే స్టే ఇచ్చిందని..రిజర్వేషన్ల విషయంలో క్లారిటీ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వానికి లేఖ రాసింది. మరోవైపు వచ్చే వారంలో క్యేబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. కాగా హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ, 2 వారాల్లో పిటిషనర్లు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే 4 వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. తాజాగా బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఆర్డర్ కాపీ వెలువడింది. జీఓ 9, 41, 42 ల పై హైకోర్టు స్టే విధించింది. ట్రిపుల్ టెస్టు పాటించకపోవడం పై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం

# ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీ.కె. అరుణ.





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీ.కె. అరుణ అన్నారు. పీ. ఎం.ధన్-ధాన్య కృషి యోజన పథకం, పప్పు ధాన్యాల మిషన్ ను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ ద్వారా శనివారం ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నారాయణ పేట మండలం జాజాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరు కాగా, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి సాయి బాబా, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం ఎంతో గొప్ప కార్యక్రమం అని, దేశంలోని 100 జిల్లాలలో నారాయణపేట జిల్లా ఈ పథకం కింద ఎంపిక కావడం ఈ ప్రాంత అభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం కింద ఎంపికైన నాలుగు జిల్లాలలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో నే మూడు జిల్లాలు నాగర్ కర్నూల్, గద్వాల, నారాయణపేట ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. ఈ ప్రాంత రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షతో ప్రవేశ పెట్టిన ఈ పథకం ఆరేళ్ల పాటు కొనసాగుతుందని,ఈ పథకం కింద ప్రతి ఏటా రూ. 960 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆమె తెలిపారు. జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం ద్వారా బడ్జెట్ విడుదల అవుతుందన్నారు.వ్యవసాయ రంగం తక్కువ ఉత్పాదకత, తగినంత హామీ లేని నీటిపారుదల, పరిమిత రుణ లభ్యత మరియు పంటకోత తర్వాత మౌలిక సదుపాయాలు లేకపోవడం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, వ్యవసాయ సామర్థ్యం సమృద్ధిగా ఉన్నప్పటికీ, ఉత్పాదకత మరియు ఆర్థికాభివృద్ధి పరంగా వెనుకబడిన అనేక జిల్లాల్లో ఈ సవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని,ఈ అంతరాలను పరిష్కరించాల్సిన అవసరాన్ని గుర్తించి, భారత ప్రభుత్వం 2025 కేంద్ర బడ్జెట్‌లో "పీఎం ధన్ ధాన్య కృషి యోజన" కింద 100 ఆకాంక్షాత్మక వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించిందని అందులో భాగంగానే నారాయణ పేట జిల్లాను ఆ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని ఆమె చెప్పారు. ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం విజయంతో ప్రేరణ పొందిన ప్రభుత్వం, రాష్ట్రాల భాగస్వామ్యంతో, ప్రస్తుత పథకాలు మరియు ప్రత్యేక చర్యలను కలిపి 'ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన'ను చేపడుతుందన్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవంతం కావడానికి, ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలలో ఉన్న పథకాలను ఉపయోగించుకుంటుందని, వ్యవసాయం %డ% రైతు సంక్షేమ శాఖ చొరవను విజయవంతంగా అమలు చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. గ్రామీణాభివృద్ధి, సహకారం, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, పశుసంవర్ధక %డ% పాడి పరిశ్రమ, మత్స్య, ఐ సి ఏ ఆర్,, నీతి ఆయోగ్, నాబార్డ్ %డ% రాష్ట్రాలు/ యూటీలు వంటి అనుబంధ మంత్రిత్వ శాఖలు/విభాగాలతో సన్నిహిత సహకారంతో పనిచేస్తుందని ఎంపీ డీకే అరుణ తెలిపారు.అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం జిల్లాకు ఒక ప్రత్యేక జాయిన్ డైరెక్టర్ ను నియమించిందని, వ్యవసాయ రంగంలోని వివిధ రకాల 36 అంశాల కు సంబంధించి ఒక్కో అంశంపై ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించి కేంద్రానికి పంపించడం జరుగుతుందని, కేంద్రం నియమించిన జాయింట్ డైరెక్టర్ వాటిని పర్యవేక్షిస్తారని ఆమె తెలిపారు. జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తుల రైతు సంఘాలను ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీ రుణాలు వస్తాయన్నారు. ఈతడి గొప్ప పథకంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఈ పథకాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని ఎంపీ సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం కింద మన నారాయణ పేట ఎంపిక కావడం ఈ ప్రాంత అభివృద్ధికి నాంది అన్నారు.ఈ పథకం ముఖ్య లక్ష్యాలు.వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, పంట వైవిధ్యీకరణ పంట తీవ్రత పెరుగుదల, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు,పంటకోత తర్వాత నిల్వ మరియు విలువ జోడింపును పెంచడం,నీటిపారుదల, సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేయడం అని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవంతం కావడానికి, ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖలలో ఉన్నపథకాలను,ఉపయోగించుకుంటుంది. 2018-19 నుంచి ఆస్పిరేషన్ బ్లాక్ కొనసాగుతోందని, 2021 లో మన జిల్లాలోని నర్వ మండలం ఆ బ్లాక్ కింద ఎంపిక అయిందని, నీతి అయోగ్ ద్వారా రూ.2 కోట్ల నిధులు వచ్చాయని ఆమె తెలిపారు. ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం లోని వంద ఆస్పిరేషన్ లలో వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ కు సంబంధించి 29 పథకాలు ఉంటాయన్నారు. వాటిలోదవ్యవసాయ పరిశోధన మరియు విద్య విభాగం, మత్స్యశాఖ, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ, సహకార,మంత్రిత్వశాఖ,జలవనరులు, నదీ అభివృద్ధి %డ% గంగా పునరుజ్జీవన శాఖ, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ పథకాలు ఉంటాయని ఆమె తెలిపారు. పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారని, జిల్లాలో ఈ పథకానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను తయారు చేస్తామని, పథకం జిల్లాలో లాంచ్ అయిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, బీజేపీ ముఖ్య నేతలు నాగురావు నామాజీ, రతంగ్ పాండ్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, ప్రధాన కారదర్శులు తిరుపతి, లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, సిద్ధి వెంకట్ రాములు, బిజెపి నగర,మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, బిజెపి వివిధ మోర్చాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీలు,సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

**అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టలేక నానా ఇబ్బందులు**
**బిల్లులు చెల్లిస్తామని చెప్తూనే ప్రభుత్వం కాలయాపన**
**పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలి**
**ఉల్లేపల్లి మాజీ ఎంపిటిసి భూక్య జ్యోతి**



**నమస్తే భారత్ :-మరిపెడ:**మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ఉల్లేపెల్లి మాజీ ఎంపిటిసి భూక్య జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ చిన్న వయస్సులో ప్రజా సేవ చేసే అవకాశం వచ్చిందని మురిసిపోయి ఎన్నుకున్న ప్రజల కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచ్లు, ఎంపిటిసిలు అప్పులు తీసుకొచ్చి గ్రామాలు, తండాలలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. రూ. లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేసిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం మారిపోవడం, పదవులు ముగిసిపోయి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న బిల్లులు చెల్లింపు సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బిల్లులు రాక, అభివృద్ధి పనుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక అనేక మంది మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎన్నికల ముందు పెండింగ్ బిల్లులు అందిస్తామని ప్రగ్భలాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హామీని విస్మరించిందని ఆరోపించారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని చెప్తూనే ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల చేయకుండా ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణిగా వ్యవహరిస్తుందని దయ్యబట్టారు. ప్రజలపై, మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలపై ఏ మాత్రం ప్రేమ ఉన్నా ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, లేనియెడల ఓట్ల కోసం వచ్చే పాలకులను తండాలు, గ్రామాలలో అడ్డుకుంటామని ఆమె హెచ్చరించారు.

## గురుకుల ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయాలని ఎంపీ కి వినతి



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకులలో అవరోహణ క్రమంలో ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం వలన ఖాళీలుగా మిగిలిన 1800 ఉద్యోగాలను హైకోర్టు తీర్పును పాటించి తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయుటకు తెలంగాణ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని గురుకుల వ్రాత పరీక్షలో మెరిట్ పొంది సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు హెచ్.నర్సింహా,శివరాజ్,రాకేష్, అలీం పాషా, సుహాన్ రాజ్ తదితరులు ఎంపీ డి కె అరుణ కు వినతి పత్రం తో పాటు హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ కాపీ ని అందచేశారు. కోర్టు తదుపరి మెరిట్ అభ్యర్థులతో ఖాళీలు భర్తీ చేయాలని తీర్పు ఇచ్చి 20 రోజులు అయిన గురుకుల అధికారు కానీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కానీ స్పందించడం లేదు అని వారికి తెలిపారు.ఒకే సమయంలో బహుళ పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చినప్పుడు అభ్యర్థులు ఒకటికంటే ఎక్కువ పోస్టులకు ఎంపికవుతారు కావున అప్పుడు ఇతర పోస్టులు ఖాళీలుగా మిగలకుండా వెంటనే మెరిట్ లిస్ట్ డౌన్ వర్డ్ ద్వారా నింపాలి అని సుప్రీంకోర్ట్ కూడా గతంలో చెప్పిందని విన్నవించారు.దీనికి ఎంపీ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయుటకు కృషి చేస్తానని తెలిపారు అని అన్నారు.

## యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

### ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్




**నమస్తే భారత్ :-తొర్రూరు:**యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు.తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు దుబ్బ తండా (బంజారా నగర్)లో మహబూబాబాద్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్ మును కుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో 7 రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక శిబిరం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నేటి యువత దేశ భవిష్యత్తు అని, వారు శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగితేనే భారతదేశం సమగ్రాభివృద్ధి సాధించగలదని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు పరిశోధనాత్మక దృష్టిని పెంపొందించుకోవాలని ,ప్రతీ విషయాన్ని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథం అనేది కేవలం విజ్ఞానశాస్త్రానికి పరిమితం కాదని, అది ప్రతి రంగంలోనూ ఆచరణలోకి రావాలని తెలిపారు. అదనపు ఎస్సై శివరామకృష్ణ, నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆరిగకూటి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ సమాజంలో ఇంకా కొనసాగుతున్న. మూఢనమ్మకాలు,తప్పుడు ప్రచారాలు, ఆధారంలేని నమ్మకాలను తర్కంతో,విజ్ఞానంతో ఎదుర్కోవడం ప్రతి విద్యావంతుడి బాధ్యత అని అన్నారు.యువత సమాజానికి మార్గదర్శకులు కావాలని,శాస్త్రీయ దృక్పథం ఉన్నప్పుడే వారు సమాజంలో సానుకూల మార్పులు తీసుకురాగలరని అన్నారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ తమ గ్రామంలో ప్రజలతో కలసి శాస్త్రీయ అవగాహన కల్పించాలని, సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోవడంలో ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక చైతన్యం, మరియు శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చెందుతాయని, ఈ తరహా శిబిరాలు యువతను దేశ సేవకు సిద్ధం చేస్తాయని పేర్కొన్నారు.అనంతరం అతిథులకు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.మాధవి లత, కె.ప్రపుల,రజిని, స్రవంతి, సమత డిగ్రీ కళాశాల పిఓ తండా హరీష్,ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి నాయక్, పోలీసులు భజన్ లాల్, కృష్ణ, జర్నలిస్టు జిలకర రాజు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మ సరోజన కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మి గౌడ్



**నమస్తే భారత్ :-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ కిష్టాపురం కి చెందిన తుమ్మ పరమేశ్వర్ మాతృమూర్తి తుమ్మ సరోజన ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి సరోజన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి పరమేశ్వర్ కి మనోధైర్యాన్ని కల్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ హోదారులు సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్,చాగంటి రామ్, మోడెం రాజు,రవి,శీను మహేందర్,నాని,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ అధికారి ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరపాలి

### -కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య



**నమస్తే భారత్ :-మరిపెడ:**హర్యానాలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ పోరన్ కుమార్.కుల వివక్ష అవమానానికి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని ఇది ముమ్మాటికి అగ్రకుల లు చేయించిన హత్య అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో బాణాల ఎల్లయ్య అధ్యక్షతన కెవిపిఎస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లచ్చయ్య పాల్గొని మాట్లాడుతూ ఒక ఐపీఎస్ ఆఫీసర్ స్థాయిలో దళితుడికి ఇంత అవమానం జరిగితే ఆ రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అని ఆయన వెల్లడించారు. దేశంలో నేడు ఆర్ఎస్ఎస్ బిజెపి మనువాద సిద్ధాంతం పేరుతో సమాజాన్ని విషతుల్యం చేస్తున్నారని దీనిని ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఐపీఎస్ అధికారి మృతి పట్ల సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ చేసి తక్షణమే దోషులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాద సిద్ధాంతంతో ముందుకు సాగాలని చూస్తున్న పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.ఈ సమావేశంలో నాగరాజ్ వెంకటేష్, నవీన్, శ్రీనివాస్, వెంకన్న ,మైసయ్య, తదితరులు ఉన్నారు.

## ఇద్దరు చిన్నారులు బావిలో పడి మృతి.



**నమస్తే భారత్ :-మహబుబాబాద్ జిల్లా:**మహబుబా బాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎంచగూడెం లో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఇటికాల నర్సయ్య-స్వాతి దంపతుల కుమారుడు రితిక్ నర్సయ్య సోదరి అనిత-శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్. అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. కుటుంబ సభ్యులు అందరు వారి బంధువులు చనిపోవడంతో వేరే గ్రామానికి వెళ్లారు. వీరు ఇద్దరు ఇంటివద్ద ఉన్నారు. ఇంటి పక్కనే ఉన్న వ్యవసాయబావి వద్ద బహిర్భూమి కి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు. బావి వద్ద చెప్పులు బట్టలు ఉండడంతో గ్రామస్తులు వెతకడంతో ఇటికాల రితిక్ అనే బాలుడి మృతదేహం లభ్యమైంది. సంఘటన స్థలానికి చేరుకున్న కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి గ్రామస్తుల సహాయంతో మరో బాలుడు జతిన్ మృతదేహం కూడా లభ్యమైంది. ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

## తట్టుపల్లి గ్రామానికి విద్యా దీపం ఆరిపోయింది


**తట్టుపల్లి పాఠశాల ఆవరణలో ప్రతి అక్షరం, ప్రతి గోడ, ప్రతి చెట్టు**
**ఇకపై ఆమె జ్ఞాపకమే, ఆమె మమకారమే.**
**కాటిపాముల రాధా లక్ష్మి టీచర్ ఇక లేరు.**




**నమస్తే భరత్:- కురవి:**మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తట్టుపల్లి గ్రామంలో వేలాది చిన్నారుల చేతుల్లో పుస్తకాలు పెట్టి, అక్షరాల రూపంలో వెలుగును నింపిన ఆ ఆదర్శ ఉపాధ్యాయురాలు కాటిపాముల రాధా లక్ష్మి టీచర్ ఈరోజు (అక్టోబర్ 11) లోకాన్ని విడిచి, నిశ్శబ్ద నింగిలో లీనమయ్యారు. తట్టుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిని ఆరంభించి, అదే పాఠశాలలో జీవితాంతం అక్షరదానం చేసిన ఆమే ప్రతి విద్యార్థి కళ్లలో భవిష్యత్తును చూసిన ఆ మాతృమూర్తి, తమ పిల్లల మాదిరే అందరినీ ప్రేమించింది. పేదరికంలో పుట్టిన పిల్లల చేతుల్లో కలం పెట్టి, ఆశల ఆకాశాన్ని చూపించింది.ఆమె మాటల్లో ప్రేమ ఉండేది, చూపులో ఆశీర్వాదం ఉండేది,శిక్షణలో క్రమశిక్షణతో పాటు కరుణ కలిసివుండేది.తట్టుపల్లి గ్రామం అంతా ఆమె పాఠాలతో వెలిగిన పుణ్యభూమి అయింది.ఈ రోజు ఆమె అంతిమ ప్రయాణం వార్త విన్న ప్రతి ఒక్కరి హృదయం కలత చెందింది.పూర్వ విద్యార్థులు కన్నీటి పర్యంతమై.మా టీచర్ మమ్మల్ని విడిచిపోయారు కానీ ఆమె బోధనలు, ఆమె మమకారం ఎప్పటికీ చెరిగిపోవు" అని ఆవేదనతో చెబుతున్నారు.ఆమె ఆత్మకు శాంతి కలగాలని,ఆమె నింగిలోనుంచి తట్టుపల్లి గ్రామ పిల్లలను దీవించాలి గ్రామ ప్రజలు కోరుకున్నారు.

## జనగాం,మహబూబాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుల ఎంపిక కోసం పీసీసీ అబ్జర్వర్ గానియమితులైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నేడు జనగాం లో పార్టీ శ్రేణులతో కలిసి సమావేశం కానున్న అబ్జర్వర్లు**





**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్11:**కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా, భారత జాతీయ కాంగ్రెస్ తెలంగాణలో అన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీలకు ( డి సి సి లు) కొత్త అధ్యక్షులను నియమించుటకు అబ్జర్వర్ లను నియమించింది.అందులో భాగంగా జనగాం, మహబూబాబాద్ జిల్లాలకు అబ్జర్వర్ గా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ నియమితులయ్యారు. అబ్జర్వర్ లుగా ఒడిశా కు చెందిన మాజీ శాసన సభ్యులు దుబాసి పట్నాయక్,శ్రీకాంత్ యాదవ్, అవేజ్ ఉన్నారు. వారం రోజుల పాటుమండల,తాలూకా,జిల్లా స్థాయిలో పార్టీ శ్రేణులతో సమావేశమై అందరి అభిప్రాయాలను సేకరించి డీసీసీ అధ్యక్ష పదవికి అర్హులైన వారి జాబితాను ఏఐసిసి కిసమర్పించనున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




**నమస్తే భారత్ :-తొర్రూరు:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నరసయ్య ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. పిడిజి లయన్ ముచ్చ రాజిరెడ్డి, లయన్ తమ్మెర ఉమా విశ్వేశ్వర రావు, క్లబ్ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ పెరుమండ్ల రమేష్ కుమారుడు వర్షిత్ గౌడ్ ల పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వారి ఆర్థిక సహకారంతో డివిజన్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, రోహిత్ హాస్పిటల్ వద్ద అన్నప్రసాద వితరణ, రిక్షా కాలనీలో 20 కుటుంబాలకు చీరలు, టీ షర్టు టవల్స్ పంపిణి, శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల, ఎస్సీ కాలేజీ హాస్టల్ లో విద్యార్థినిలకు పరీక్ష ఫ్యాడులు, రూ.6 వేల విలువచేసే 3 సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. గోశాల నిర్మాణానికి రూ.3 వేలు అందించారు. చిట్యాల జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేసి మొక్కలు నాటారు. వివిధ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడిజి లు లయన్ డాక్టర్ కె రాజేందర్ రెడ్డి, లయన్ తమ్మెర విశ్వేశ్వర రావు, ఆర్ సి దామేర సరేష్, జోన్ చైర్మన్ చిదిరాల నవీన్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, పిఆర్సి తమ్మెర వీరభద్రరావు, పాస్ట్ ప్రెసిడెంట్ మున్నూరు కోటయ్య, స్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ రమేష్, హాస్టల్.వార్డెన్. మధురిమ, ఉపాధ్యాయ బృందం అశోక్, శ్రీను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవ అవగాహనా సదస్సు అంగన్వాడీ టీచర్స్

**ఐ సి డి ఎస్ ఉదయ ఆధ్వర్యంలో**
**గర్భిణీ స్త్రీలకు సీమంతం**






**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్11:** మాత, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతూ ప్రతియేటా పోషకాహారం పై అవగాహనా కల్పిస్తూ మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్యర్యంలో పోషణ మాసోత్సవం. రంగా రెడ్డి షాద్నగర్/ ఫరూక్ నగర్ వెల్జిజర్ల/పిల్లి కుంటా తండా కమ్యూనిటీ హాల్ లో ఐ సి డి ఎస్ ఉదయ అధ్యర్యంలో పోషణ మాసోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గాఐ సి డి ఎస్ఉదయ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గర్భిణీలు, బాలింతలు, తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్య సంరక్షణ పై అంగన్వాడీ టీచర్లకు అవగాహనా కల్పించారు. గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకహారం, చిన్నపిల్లల అన్నప్రాసన ఆరోగ్య సంరక్షణ వాటి వాటిపై క్లుప్తంగ పోషకాలు గల ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో, సెక్టర్ సూపర్వైజర్ జయ లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, కే సుజాత, ఉమకాంత, మహేశ్వరీ, సుజాత, హేమలత, పద్మ, అలివేలు, హెల్పర్ సువాలి, అనూష, శ్రీలత, సిస్టర్ మరియా , తదితరులు పాల్గొన్నారు.

## బరివర్షాలకు దెబ్బతిన్న పరిగిరోడ్

**ఇబ్బంది పడుతున్న పట్టణ ప్రజలు వాహనదారులు**







**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్ 11:** బరివర్షాలకు షాద్ నగర్ పట్టణం లోని పరిగి రోడ్డు బస్టాండ్ ఎదురుగా చాల రోజులుగా రోడ్డుపై గుంత పడి వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇంకా వాహనాలు పాడైయెందుకు అవకాశం ఉంది కాబట్టి కొంచం సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇట్టి గుంతను పుడ్చాలని పట్టణ ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

## సమ్మక్క సారాలమ్మ తాడ్వాయి మండలం బయ్యక్కపేట గ్రామానికి చెందినచందా మహేశ్వర రావు ఆదివాసి కోయ తెగ కులం చెందినవారు ఆదివాసీ ముద్దు బిడ్డ

**ఆదివాసీ ముద్దు బిడ్డ చందా మహేశ్వర రావు**
**డాక్టరేట్ (Ph. D)పట్టా సాధించారు**



**ములుగు జిల్లానమస్తే భారత్(ప్రతినిధి):** సూరవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞాన పీఠం, ఓరుగల్లు ప్రాంగణంలో ఆచార్య భట్టు రమేష్ పర్యవేక్షణలో పరిశోధకుడిగా విద్యాభ్యాసం చేసిన ఆయన, "కోయ గిరిజనుల పటం కథలు అధ్యయనం అనే అంశంపై డాక్టరేట్ (Ph.D.) పట్టా సాధించారుఈ సందర్భంగా విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి చేతుల మీదుగా చందా మహేశ్వర రావుకు డాక్టరేట్ పట్టాను అందజేశారు ఈ విజయంపై పీఠాధిపతి, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, బయ్యక్కపేట గ్రామ ప్రజలు, ఆదివాసి సంఘాల నాయకులు చందా మహేశ్వర రావును అందరు సంతోషం వ్యక్తం అభినందించారు.

## హై లెవెల్ బ్రిడ్జిలకి మోక్షమెప్పుడో సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్







**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:** ప్రతి వర్షాకాలంలో మూడు గ్రామాల ప్రజలకు కష్టాలు. సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్. వర్షాకాలం వచ్చిందంటే చాలు మండల పరిధిలోని పులిమామిడి, బిజ్వార్, అవసలోనిపల్లి గ్రామాల మధ్య రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ గ్రామాల మధ్య గల రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిలకు మోక్షం ఎప్పుడు, కలుగుతుందోనని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు .వర్షాకాలం వచ్చిందంటే చాలు భారీ వర్షాలకు పులిమామిడి చెరువు కట్ట మలుపు దగ్గర అదేవిధంగా బిజ్వార్, అవుసలోనిపల్లి గ్రామాల మధ్య వాగుపై నీరు ఉధృతంగా ప్రవహిస్తూ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం, కలిగిస్తుందని తెలిపారు. ఎప్పుడో నిర్మించిన లో లెవెల్ బ్రిడ్జిలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ప్రస్తుతం ఆ బ్రిడ్జిలపై నీరు ప్రవహిస్తుండడంతో రహదారి గుంతలమయం, కావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు, ఎదుర్కొంటున్నారన్నారు. ఈ రహదారిపై ద్విచక్ర వాహనాలు మొదలు ఆటోలు, కార్లు, ట్రాక్టర్లలతో పాటు వివిధ రకాల భారీ వాహనాలపై ఈ మూడు గ్రామాలతో పాటు మగ్ధంపూర్, ఊట్కూర్, పెద్ద జట్రం, పాత పల్లి, ధన్వాడ గ్రామాలకు ప్రజలు ప్రయాణిస్తుంటారని, ప్రయాణికులకు మాత్రం ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు వీటిపై హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించి ప్రయాణికుల ఇక్కట్లు తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## డీసీసీ అధ్యక్షుల ఎంపికలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రతి బలోపేతమే లక్ష్యంగా డీసీసీ అధ్యక్షుల ఎంపిక**




**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్11:** శనివారం జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ లో భాగంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ ప్రెస్ మీట్ లో డీసీసీ ఎన్నికల అబ్జర్వర్, ఒడిశా రాష్ట్రానికి చెందిన దుబాసిస్ పట్నాయక్, పీసీసీ కోఆర్డినేటర్లు శ్రీకాంత్ యాదవ్, ఎండీ.ఆవేజ్, జువ్వాడి ఇందిరా రావు, ప్రస్తుత జనగాం జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి, జనగాం జిల్లా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా డీసీసీ అధ్యక్షులను నియామక ప్రక్రియ ప్రారంభిస్తు న్నాం అని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం పాటుపడే వ్యక్తికి మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే డీసీసీ ఎంపిక ప్రక్రియలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ,నాయకులు సహకరించాలని కోరారు. డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ లో భాగంగా జిల్లాలో ఉన్న 3 నియోజకవర్గాల్లో ఉన్న నాయకులను, కార్యకర్తలను కలిసి వారి యొక్క అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. నాయకుల, కార్యకర్తలనాయొక్క అభిప్రాయాలను అధిష్టానానికి పంపి పార్టీ బలోపేతం కోసం పాటుపడే వ్యక్తిని డీసీసీ పదవికి సిఫారసు చేస్తామని అన్నారు. దుబాసిస్ పట్నాయక్ గారు మాట్లాడుతూ. అభ్యర్థి ఎంపిక ప్రక్రియలో అందరి అభిప్రాయలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో ప్రతి కార్యకర్త, నాయకులు పాల్గొని సహకరించాలని కోరారు.

## పోషణ్ అభియాన్ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా

**డాక్టర్ వి విజయలక్ష్మిడిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ**










**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్ 11:** ఫరూక్ నగర్ మండల్ లోని గుండు గేరీ ఏరియాలో ఉన్న ముస్లిం కమిటీ హాల్ లో ఐ.సి.డి .ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్నగర్ డివిజన్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భవతులకు, బాలింతలకు మరియు కిషోర్ బాలికలకు డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోషకాహారము భుజించాలి అని, పోషకాహారం వలన శరీరానికి వ్యాధి నిరోధక శక్తి వచ్చి ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉండాలని తెలియజేశారు. పోషకాహారంలో ప్రోటీన్లు, విటమిన్లు ,మాంసకృతులు అన్ని మన శరీరానికి సమపాల్లో అందాలంటే ఏ సీజన్లో వచ్చే పండ్లు , ఆ సీజన్లో తినాలి మరియు అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు బాగా తీసుకోవాలని తెలియజేశారు. మరియు స్త్రీలకు వచ్చే సమస్యల గురించి , గర్భవతులకు మరియు బాలింతలకు చెప్పారు. గర్భవతులు అందరూ కూడా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియచేసి, ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు చేయించు కోవాలని తెలంగాణ ప్రభుత్వం మెరుగైన సేవలు అందిస్తుందని తెలియజేశారు. మరియు కిశోర బాలికలు ఎదుర్కొనే రక్తహీనత మరియు నెలసరి పీరియడ్స్ గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరంగా తెలియజేశారు. గర్భవతులు, బాలింతలు మరియు కిషోర్ బాలికలు అంగన్వాడి సెంటర్లలో ప్రభుత్వము అందిస్తున్న పాలు గుడ్లు , అమృతం పౌడర్ , మురుకులు మరియు అన్ని రకాల ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ సువర్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటమ్మ , ఫెమీనా మహిళ మండలి నాయకురాలు ఆలీయా సుల్తానా , అంగన్వాడి టీచర్లు, గర్భవతులు, బాలింతలు మరియు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## నేడు పల్స్ పోలియో ప్రోగ్రాంకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

**0 నుండి 5 సంవత్సరంలోపు పిల్లలందరికి కూడా తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి**
**డాక్టర్ వి విజయలక్ష్మి...డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ**



**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్11:** ఆదివారం 12 అక్టోబర్ రోజున నిర్వహించే సబ్ నేషనల్ ఇమ్మ్యునైజేషన్ దినోత్సవం లో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమమును తెలంగాణ రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, సంగారెడ్డి, హనుమకొండలో నిర్వహిస్తున్నారు అని, అందుకుగాను మన షాద్ నగర్ డివిజన్లో అన్ని మండలాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రేపు నిర్వహించే పల్స్ పోలియో ప్రోగ్రామ్లకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. రేపు నిర్వహించే పల్స్ పోలియో ప్రోగ్రాంలో షాద్ నగర్ డివిజన్లోని మొత్తం 0 నుండి 5 సంవత్సరంల పిల్లలు 35,267 మంది కి చుక్కలు వేయనున్నామని తెలియజేశారు. ఇందుకుగాను 289 బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బూతులలో 1168 మంది ఆరోగ్య సిబ్బంది, మరియు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని, 29 మంది రూట్ సూపర్వైజర్లు పనిచేస్తున్నారని, 6 మొబైల్ టీమ్లు పనిచేస్తున్నాయని, డివిజన్లో 11 ట్రాన్సిస్ట (బస్టాండ్ లో మరియు రైల్వే స్టేషన్లు) పాయింట్లలో బూతులు ఏర్పాటు చేశామని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. బూతులలో పోలియో చుక్కలు వేసుకుని పిల్లలకు 13 మరియు14 తేదీలలో ఇంటింటి సర్వే చేసి పోలియో చుక్కలు వేస్తారని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. విజయలక్ష్మి షాద్ నగర్ డివిజన్లోని ప్రజల అందరికీ తెలియజేయడమ ఏమనగా..! 0 నుండి 5 సంవత్సరంలో పిల్లలందరి కి కూడా తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తెలియజేశారు.

## మేర యువభారత్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**నమస్తే భారత్ :-తొర్రూరు:** మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు మేరా యువభారత్ యూత్ కోఆర్డినేటర్ భానోత్ వీరన్న నాయక్ తెలిపారు. శనివారం ఆయన డివిజన్ కేంద్రంలో మాట్లాడుతూ తొర్రూరు, పెద్ద వంగర, దంతాలపల్లి, మరిపెడ మండలాల బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కి 15 నుంచి 29 సంవత్సరాల యువతి, యువకులు హాజరు కావాలని కోరారు. స్పోర్ట్స్ మీట్లో ఈ స్పోర్ట్స్ మీట్ లో కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్, షటిల్ (సింగిల్స్) పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ట్రోఫీ మెడల్లో అభినందన పత్రాలు అందజేస్తామన్నారు. ఆసక్తి కలిగిన యువతీ, యువకులు, యువజన సంఘాల ప్రతినిధులు ఈనెల 12 13 వ తేదీలలో 9959871432,9652869215 నెంబర్ల ద్వారా రిజిస్ట్రేషన్ (నమోదు) చేసుకోవాలని కోరారు.

# పేట లో అట్టహాసంగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాలు

**-ఆకట్టుకున్న పథ సంచలన్**
**-అడుగడుగునా పూలతో ఘన స్వాగతం**
**-రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ**
**-సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్**
**-పళ్ళ హనుమాన్ మందిరం నుంచి శ్రీ గార్డెన్ వరకు కొనసాగిన పథ సంచలన్..**







**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా పథ సంచలన్ కార్యక్రమాన్ని పళ్ళ హనుమాన్ మందిరం నుంచి ప్రారంభమై సరాఫ్ బజార్.మెయిన్ చౌక్.సుభాష్ రోడ్.వీర సావర్కర్ చౌరస్తా... సత్యనారాయణ చౌరస్తా... బస్టాండ్ మీదుగా శ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. ముందుగా ప్రార్థన తో పథ సంచలన్ ప్రారంభించారు. పథ సంచలన్ పాల్గొన్న స్వయం సేవకులకు అడుగడుగునా పూలతో ప్రజలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. పథ సంచలన్ లో వేలాదిగా స్వయం సేవకులు పాల్గొన్నారు.వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్, వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్ పేర్కొన్నారు. శ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరలక్ష్మి సరోదే, నగర సంఘ చాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి తో పాటు స్వయం సేవకులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం. బలరామ రైతు సంఘం.ఘన స్వాగతం

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పథ సంచలన్ పాల్గొన్న స్వయం సేవకులకు నారాయణపేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మెయిన్ చౌక్ వద్ద అలాగే భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో సత్యనారాయణ చౌరస్తాలో పూలతో స్వాగతం పలికారు. అలాగే పలువురు స్వచ్ఛంద, ధార్మిక సంస్థలు స్వయం సేవకులకు పూలతో స్వాగతం పలికారు.


# నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**గుత్తి కోయ గూడ ల్లో ప్రాథమిక పాఠశాల భవనాల ప్రారంభోత్సవం**
**సమ్మక్క సారాలమ్మ తాడ్వాయి మండలం ములుగు జిల్లా**









**ములుగు జిల్లా నమస్తే భారత్ (ప్రతినిధి):**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు శనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని కొండపర్తి క్రాస్ చేన్నాపురం తోగు వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను, లవ్వల స్టేజి జలగలంచ వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జలగలంచ, చేన్నాపురం తోగు గుత్తి కోయ గూడెం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉండటం ద్వారా కొన్ని సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని అయినప్పటికీ గుత్తి కోయ పిల్లలకు చదువు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలలను నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అందరికీ సోలార్ లైట్స్ ఏర్పరచడం జరుగుతుందని దాదాపు ఈ 53 గుత్తి కోయ హాబిటేషన్లో సర్వే నిర్వహించి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జలగలంచ ప్రాంతం రహదారికి పక్కనే ఉన్నందున పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు వైపు వెళ్ళనివ్వకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ పాఠశాలల ఏర్పాటులో సహకరించిన జిల్లా అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం గుత్తి కోయ చిన్నారులతో మంత్రి ముచ్చటించడంతో చిన్నారుల్లో ఉత్సాహం ఉప్పొంగింది.ఈ కార్యక్రమంలో డి పి ఓ దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి గ్రామానికి ప్రణాళిక ఉంటేనే అభివృద్ధి సాధ్యం

**ఏటూరు నాగారం మండలం.ములుగు జిల్లా.**
**రానున్న రోజుల్లో మున్సిపాలిటీ ఏర్పాటు**
**ఏటూరు నాగారం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం.**





**ములుగు జిల్లా నమస్తే భారత్ (ప్రతినిధి):**కోటి రూపాయల నిధులతో నిర్మించనున్న వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన.రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవాలని, మాస్టర్ ప్లాన్ ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారుశనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఒక కోటి రూపాయల నిధుల తో నిర్మించనున్న వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరు నాగారం ప్రాంతం గతంలో చిన్న పల్లె టూరిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిందని ప్రస్తుత కాలంలో రెవెన్యూ డివిజన్ గా, 5 మండలాలకు కేంద్రంగా రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా, ప్రధాన కేంద్రంగా నిలిచిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు.ఏటూరు నాగారం కేంద్రంగా ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది ప్రజలు తమ రోజువారి అవసరాల కోసం ఈ ప్రాంతానికి వస్తున్నారని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.గతంలో ఏటూరు నాగారం ములుగు రెండు ప్రాంతాల మధ్య బస్సు డిపో విషయంలో సమస్య తలెత్తిందని ఈ విషయంపై సంబంధిత అధికారులతో రవాణా శాఖ మంత్రితో చర్చించి ఏటూర్ నాగారం ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేస్తున్నామని, ములుగు ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేయడం ద్వారా కేవలం బస్సులు ములుగు ప్రాంతానికి వచ్చి హన్మకొండకు తిరుగు ప్రయాణం అవుతాయని, ఏటూరు నాగారం లో బస్ డిపో నిర్మాణం చేయడం ద్వారా ప్రతి బస్సు ఏటూరు నాగారం రావడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ఐదు మండలాలకు ఇక్కడి ప్రజలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందని ఏడున్నర కోట్ల రూపాయలతో ఇక్కడ బస్ డిపో ఏర్పాటు కు శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏటూరు నాగారం నుంచి గోదావరి నది వరకు రెండున్నర కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందరి సహకారంతో ఏటూరు నాగారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏటూరునాగారంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని దానికి సంబంధించిన నిర్మాణ పనులకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ములుగు,ఏటూర్ నాగారం టౌన్ కేంద్రాలుగా ఉన్నాయని ఈ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని దానిలో భాగంగానే ఏటూరు నాగారం లో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం గత ఎనిమిది నెలల ప్రయత్నాలు చేసి చివరికి వెజ్ నాన్ వెజ్ మార్కెట్కు నేడు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు.రాబోయే రోజుల్లో పూర్తిస్థాయి లో గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్ వంటి అభివృద్ధి పనులను చేపడతామని అన్నారు. స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో సింగరేణి సంస్థ నుంచి ప్రత్యేక నిధులతో ఈ మార్కెట్ నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పి.జె.డేవిడ్ రాజ్‌కు రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలు

**నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ విభాగంలో నియామకం. (స్పెషల్ కరస్పాండెంట్)**





**నమస్తే భారత్ షాద్ నగర్అక్టోబర్ 11:**జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ సంగంనేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ విభాగంలో నియామకం (స్పెషల్ కరస్పాండెంట్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గ్రేటర్ హైదరాబాద్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ డేవిడ్ రాజ్ నియమితులయ్యారు.ఈ నియామక కార్యక్రమం శనివారం ఘట్కేసర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగింది. జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుక్కా డానియల్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయబడింది. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్ బ్యాడ్జి బహుకరించారు. రాష్ట్ర చైర్మన్ కాసాల నాగరాజు ఐడి కార్డ్ అందజేశారు. రాష్ట్ర నార్త్ జోన్ చైర్మన్డాక్టర్ వంగూరి యాదవ రెడ్డి హ్యూమన్ రైట్స్ కండువా అలంకరించగా, రాష్ట్ర స్పోక్స్‌పర్సన్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు శాలువా కప్పి, సత్కరించి సంఘంలోకి ఆహ్వానించారు. రాష్ట్ర స్థాయి ప్రభుత్వ అధికారి డేవిడ్ రాజ్ వంటి నిబద్ధతగల వ్యక్తి సంఘంలో చేరడమే గర్వకారణమని నేతలు పేర్కొన్నారు. ఆయన నియామకానికి కృషి చేసిన డా. సుక్కా డానియల్‌ను పలువురు అభినందించారు.కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా చైర్మన్ సగ్గు సాయికుమార్, తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక విభాగం కళాకారులు మిట్ట గడుపుల భరత్, అనిల్, రామచందర్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు మేడారంలో అభివృద్ధి పనులను సందర్శించనున్న మంత్రీ వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క

**తేదీ: 12.10.2025 ఆదివారం ఉదయం తాడ్వాయి మండలం మేడారంలో జరిగే అభివృద్ధి పనులను ఉదయం 08:గంటలకు పరిశీలించేందుకు విచ్చేస్తున్న మన ప్రియతమ నాయకురాలు మంత్రీ వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా నమస్తే భారత్ (ప్రతినిధి):**జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతి నిధులు అనుబంధ సంఘాల నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు మహిళా నాయకు రాలు ప్రజలు ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని కోరుతూన్నాను బొల్లు దేవేందర్ ముదిరాజ్ తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

# ఆత్మవిశ్వాసంతో మెరిసిన నారాయణ విద్యార్థులు

**మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ ఘనత**



**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్11:**మహబూబ్‌నగర్ జోనల్ స్థాయిలో నారాయణ పాఠశాలలో శనివారం నాడు నిర్వహించిన మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ ఉత్సాహపూరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది. వనపర్తి,షాద్‌నగర్ కేంద్రాల విద్యార్థులు ఈ పోటీలో అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఫరూక్‌నగర్ మండల విద్యాశాఖ అధికారి టి. మనోహర్ హాజరై, విద్యార్థులను ప్రోత్సహించారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జీఎం కె. గోపాల్ రెడ్డి, డీజీఎం డి. వెంకట రమణా రెడ్డి, ఏజీఎం ఆర్. వెంకట్ రెడ్డి, జ్యూరీ సభ్యులు శ్రీకాంత్, మచ్చేందర్, స్వాతి, గౌతమి తదితరులు గౌరవ అతిథులుగా విచ్చేశారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ఆరంభమైంది. ఆరవ తరగతి విద్యార్థిని తన సాంస్కృతిక నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకర్షించింది.అనంతరం ఎంఇఓ మనోహర్ మాట్లాడుతూ...ఇలాంటి వేదికలు విద్యార్థుల్లో భావవ్యక్తీకరణ,భాషా నైపుణ్యం,ఆత్మవిశ్వాసం, సమయపాలన వంటి కీలక గుణాలను పెంపొం దిస్తాయి. ధైర్యంగా తమ ఆలోచనలను వ్యక్తపరచడం విజయానికి మొదటి మెట్టు అని అన్నారు. 6, 7, 8, 9వ తరగతుల విద్యార్థుల మధ్య జరిగిన ఈ పోటీ ఉత్కంఠభరితంగా సాగింది. విద్యార్థులు తాము ఎంచుకున్న అంశాలపై స్ఫూర్తిదాయకంగా, అనర్గళంగా మాట్లాడి తమ ప్రతిభను చాటుకున్నారు.వనపర్తి, షాద్‌నగర్ విద్యార్థులు ప్రదర్శించిన వాగ్ధాటి, ఆలోచనా శైలి, సమాధానాల స్పష్టత జడ్జీలను ఆకట్టుకున్నాయి.విద్యార్థులు ఆటపాటలతో కార్యక్రమానికి సందడి తెచ్చారు. చివరగా, తరగతుల వారీగా విజేతలకు అతిథుల చేతుల మీదుగా మొదటి, రెండవ బహుమతులు అందజేయబడ్డాయి.నారాయణ పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ... విద్యార్థుల ప్రతిభను వెలికితీసి,సమాజంలో ఆత్మవిశ్వాసంతో నిలబడేలా తీర్చిదిద్దడానికి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని పేర్కొంది.ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని మరింత మెరుగుపరిచే ఒక అద్భుత వేదికగా నిలిచిందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమ విజయానికి ఆర్ డి. అనిల్ కుమార్, ఎచ్ ఆర్ సతీష్, కోఆర్డినేటర్ నితిన్ కుమార్ రెడ్డి, సాఫ్ట్ స్కిల్ టీమ్, ప్రిన్సిపల్ మాధవి, ఏఓ శ్రీధర్, అకాడమిక్ డీన్ అనురాధ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు కీలక పాత్ర పోషించారు.డి ఎస్.

## రాత్రి పూట మీరు తినే ఆహారంలో వీటిని చేర్చుకోండి.. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు..



అధికంగా బరువు ఉన్నవారు రాత్రి పూట భోజనాన్ని త్వరగా ముగిస్తుంటారు. రాత్రి పూట తినే ఆహారంలో చపాతీలను చేర్చుకుంటారు. అంతే కాదు రాత్రి పూట ఆహారాన్ని తక్కువగా తింటారు. ఇలా బరువు తగ్గాలనుకునే వారు రాత్రి భోజనం పట్ల అనేక జాగ్రత్తలను పాటిస్తుంటారు. అయితే బరువు తగ్గాలంటే పలు ఆహారాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. సరైన పోషకాలు ఉండే ఆహారాలను తింటే బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ క్రమంలోనే రాత్రి పూట కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గుతారు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి కనుక ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అధిక బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్న వారు రాత్రి పూట ఈ ఆహారాలను తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది.స్కిన్‌లెస్ చికెన్, చేపలు, కూరగాయలు..రాత్రి పూట ఆహారంలో స్కిన్ లెస్ చికెన్ తినవచ్చు. ఇది అద్భుతమైన ప్రోటీన్లను అందిస్తుంది. అలాగే రాత్రి పూట ఆహారంలో చేపలను తింటున్నా మేలు జరుగుతుంది. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. సోయా టోఫులో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. పప్పు దినుసులు, శనగలను తింటున్నా కూడా ఫలితం ఉంటుంది. వీటిల్లో ఫైబర్, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గేలా చేస్తాయి. పిండి పదార్థాలు చాలా తక్కువగా ఉండే కూరగాయలను రాత్రి పూట తినాల్సి ఉంటుంది. పాలకూర, బ్రోకలీ, కాలిఫ్లవర్, మొలకలు, క్యాప్సికం, పుట్ట గొడుగులు, గ్రీన్ బీన్స్ వంటి ఆహారాలను రాత్రి పూట తింటుంటే మేలు జరుగుతుంది.కినోవా, బ్రౌన్ రైస్..సంక్లిష్టమైన పిండి పదార్థాలు ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. కినోవా, బ్రౌన్ రైస్, చిలగడదుంపలు వంటి వాటిల్లో సంక్లిష్టమైన పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్‌గా మారేందుకు సమయం పడుతుంది. పైగా వీటిని కాస్త తిన్నా చాలు, వీటిల్లో ఉండే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇలా ఇవి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను కూడా రాత్రి పూట తినవచ్చు. అవకాడో, బాదంపప్పు, వాల్ నట్స్, చియా సీడ్స్‌ను రాత్రి పూట తినవచ్చు. అలాగే ఆలివ్ ఆయిల్‌ను కూడా తీసుకోవచ్చు. ఇవన్నీ రాత్రి పూట తీసుకోదగిన ఆహారాలు. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి.ఈ కాంబినేషన్ ట్రై చేయండి..రాత్రిపూట ఆహారంలో చేపలను, కూరగాయలను కలిపి కాంబినేషన్‌లో తినవచ్చు. లేదా చికెన్, వెజిటబుల్ సలాడ్, ఫ్రూట్ సలాడ్ వంటి వాటిని కలిపి తీసుకోవచ్చు. బ్రౌన్ రైస్, వెజిటబుల్ సూప్‌ను కలిపి తీసుకోవచ్చు. సోయా టోఫు, కూరగాయలను కలిపి కూడా తినవచ్చు. ఇలా రాత్రి పూట భోజనాన్ని ప్లాన్ చేసుకోవచ్చు. అయితే ఆరోగ్యకరమైన ఆహారాలను తిన్నప్పటికీ వీటిని రాత్రి పూట తక్కువ మోతాదులోనే తినాలి. ఇతర ఆహారాలతో పోలిస్తే ఇవి బరువు తగ్గేందుకు మనకు ఎంతో ఉపయోగపడతాయి. కానీ ఎక్కువ మోతాదులో మాత్రం తినకూడదు. ఇక రాత్రి పూట భోజనాన్ని వీలైనంత త్వరగా తినేయాల్సి ఉంటుంది. భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 2 నుంచి 3 గంటల వ్యవధి ఉండేలా చూసుకోవాలి. చక్కెర ఉండే ఆహారాలు, ప్రాసెస్ ఫుడ్స్, శీతల పానీయాలను తాగకూడదు. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే అధిక బరువును చాలా తేలిగ్గా తగ్గించుకోవచ్చు.

# స్థానిక ఎన్నికలపై రేవంత్ సర్కార్ నిర్ణయం ఇదే ఈ నెల 15న కేబినెట్ భేటీ

హైదరాబాద్:తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల అంశం రోజుకో మలుపు తిరుగుతోంది. ప్రభుత్వం రిజర్వేషన్లకు సంబంధించి స్పెషల్ జీవోలు తీసుకొచ్చి ఎన్నికలకు సిద్ధమైంది. అటు ఎన్నికల సంఘం సైతం షెడ్యూల్‌తో పాటు నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అంతా ఎన్నికల మోడ్‌లోకి వెళ్లిన వేళ హైకోర్టు ప్రభుత్వానికి బిగ్ షాక్ ఇచ్చింది. రిజర్వేషన్లను నిలిపివేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. దీంతో హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం ఏ విధంగా ముందుగా సాగుతుందనే ఆసక్తి అందరిలో నెలకొంది.ఈ నేపథ్యంలో ఈ నెల 15న తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పుపై కేబినెట్ ప్రధానంగా చర్చించనుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఉన్న మార్గాలేంటీ అనే అంశంపై చర్చించనున్నారు. అదేవిధంగా రిజర్వేషన్ల అంశంపై



సుప్రీం కోర్టులో పోరాడేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. సుప్రీంలో స్పెషల్ లీవ్ పిటిషన్ వేయాలని నిర్ణయించింది.కాగా పాత విధానంలో స్థానిక ఎన్నికలకు అడ్డంకులేవీ లేవని హైకోర్టు తెలిపింది. ఓపెన్ కేటగిరీలో స్థానిక ఎన్నికలు జరుపుకోవచ్చని చెప్పింది. ఎన్నికల ప్రక్రియలో తాము జోక్యం చేసుకోవడం లేదన్న న్యాయస్థానం.. రిజర్వేషన్ల50శాతం పరిమితిని పరిగణనలోకి తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. ఈ క్రమంలోజీవోలు 9, 41, 42 అమలు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా పాత విధానంలో ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10శాతం, బీసీలకు 25శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి.

# ఆలస్యం అయ్యింది సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయండి

హైదరాబాద్, అక్టోబర్ 11: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును రేవంత్ సర్కార్ ఆశ్రయించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని.. ఇకనైనా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం తెలిపి 6 నెలలు గడిచిందని గుర్తు చేశారు. ఈ రెండు బిల్లులు రాష్ట్రపతి వద్దకు చేరినా ఆమోదం పొందలేదని తెలిపారు. ఈ బిల్లులకు చట్టబద్ధత కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిన్న ప్రయత్నం



కూడా చేయలేదని విమర్శించారు. 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే సవరణ బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని చెప్పారు.అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులు రాష్ట్రప్రతి వద్ద, చట్ట సవరణ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండగానే రేవంత్ సర్కార్ తెచ్చిన జీవో నం.9 పై హైకోర్టు స్టే విధించిందని పేర్కొన్నారు. ఈరోజు ఉదయం 8.30 గంటల ప్రాంతంలో హైకోర్టు ఉత్తర్వుల కాపీ అందిందని చెప్పారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులను ఆరు నెలలుగా కోల్డ్ స్టోరేజీలో పెట్టిన కేంద్ర ప్రభుత్వంపై, రాష్ట్రపతిపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టు ను ఆశ్రయించి న్యాయ పోరాటం చేయాలని పేర్కొన్నారు.

# టీ షర్ట్ మేడిన్ తెలంగాణ – అంతర్జాతీయ బ్రాండ్‌గా వరంగల్ వస్త్రం

వరంగల్ : మేడిన్ తెలంగాణ సాక్షాత్కారమైన వేళ తెలంగాణ టీ షర్ట్ ఇప్పుడు అంతర్జాతీయ దుస్తుల మార్కెట్‌లో ఆకట్టుకుంటోంది. సౌత్ కొరియాకు చెందిన దిగ్గజ సంస్థ యంగ్‌వన్ వరంగల్ సమీపంలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో తమ తొలిదశ ప్రొడక్షన్‌ను తాజాగా ప్రారంభించింది. ఇక్కడ తయారు చేస్తున్న టీ షర్టుల్లో 100 శాతం ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుండడం మరో విశేషం.అన్నింటి మీదా మేడిన్ తెలంగాణ, ఇండియా అని బ్రాండ్ ముద్రించి ఉండడం మన వస్త్ర పరిశ్రమ ఖ్యాతిని దశదిశలా చాటుతోంది. రాష్ట్ర ప్రభుత్వంతో యంగ్‌వన్ సంస్థ చేసుకున్న ఒప్పందంలో భాగంగా 120 మిలియన్ డాలర్ల (12 కోట్లు) పెట్టుబడితో ఇక్కడ మొత్తం 8 ప్రాజెక్టులు నిర్మించాల్సి ఉంది. తొలిదశలో ఇప్పటి వరకు 25 మిలియన్ డాలర్ల పెట్టుబడితో యంగ్‌వన్ వారు ఆరు భవన నిర్మాణాలు చేపట్టారు. ఇటీవలే తొలి ప్రాజెక్టు పూర్తయింది.టీ షర్టులను కత్తిరిస్తున్న మహిళలు ప్రస్తుతం ప్రతి నెలా సుమారు రూ.కోటి విలువైన 10 నుంచి 15 వేల టీ షర్టులను ఎగుమతి చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పరిశ్రమలో సుమారు 200 మంది పని చేస్తున్నారు. 2029 నాటికి మొత్తం 8 ప్రాజెక్టులు పూర్తిచేసి సుమారు 11,700 మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో యంగ్‌వన్ సంస్థ వేగంగా ప్రణాళిక అమలు చేస్తోంది. వరంగల్ జిల్లా సంగెం మండలం సమీపంలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో యంగ్‌వన్ పరిశ్రమను నెలకొల్పారు.




గ్రామీణులకు ఉపాధి అవకాశాలు : యంగ్‌వన్ సంస్థ ప్రాజెక్టు భారత పారిశ్రామిక రంగానికి ఒక మోడల్ పెట్టుబడిగా నిలుస్తోంది. ఇది వస్త్ర తయారీ కేంద్రం మాత్రమే కాదు ఉపాధి, ఎగుమతులు, స్థిర ఆర్థికాభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచే ప్రాజెక్టుగా కూడా నిలవనుంది. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కొనసాగితే 2029 నాటికి మేకిన్ ఇండియా విజన్‌కు చక్కటి ఉదాహరణగా నిలుస్తుంది.టెక్స్‌టైల్ పార్కులోని యంగ్‌వన్ పరిశ్రమసుమారు 1,357 ఎకరాల్లో నెలకొల్పిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లోని 297 ఎకరాల్లో పెద్ద ఎత్తున యంగ్‌వన్ కంపెనీని ప్రారంభించారు. ముఖ్యంగా గ్రామీణ యువత జీవనోపాధికి ఇది మరింత తోడ్పాటును అందించనుంది.

టెక్స్‌టైల్ రంగంలో గార్మెంట్ మేకింగ్, క్వాలిటీ కంట్రోల్, స్యూయింగ్ వంటి ఉద్యోగాలు పెద్ద సంఖ్యలో లభ్యమవుతాయి. ఇప్పటికే కొన్ని పోస్టులకు అర్హతలను బట్టి నియామకాలు జరుగుతున్నాయి. ఉదాహరణకు సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్, డిప్లొమా సివిల్ ఇంజినీర్, మేనేజర్ ఫైనాన్స్ అండ్ ఎకౌంట్స్, ఫ్యాక్టరీ మేనేజర్ వంటివి.90 శాతం మహిళలే : యంగ్‌వన్ వస్త్ర పరిశ్రమలో 90 శాతం మంది మహిళలే పనిచేస్తున్నారు. ముఖ్యంగా సమీప గ్రామాలకు చెందిన మహిళలకు ఇక్కడ ఉపాధి లభిస్తోంది. వీరికి కంపెనీయే ట్రైనింగ్ ఇచ్చి పనుల్లోకి తీసుకుంటోంది. ప్రధానంగా టైలరింగ్, ఎంబ్రాయిడరీ వంటి మొదలైన పనులు నేర్పిస్తోంది. ప్రభుత్వం నిర్దేశించిన కార్మిక వేతన చట్టం ప్రకారం వీరికి వేతనాలు అందజేస్తున్నట్లు యంగ్‌వన్ ప్రతినిధి వివరించారుప్రారంభ వేతనం రూ.15 వేల నుంచి వారికున్న నైపుణ్యాన్ని బట్టి రూ.40 వేల నుంచి 50 వేల వరకూ ఇస్తున్నారు. మహిళలను వారి సొంత గ్రామాల నుంచి కంపెనీ బస్సుల్లో తీసుకొచ్చి విధులు పూర్తయ్యాక తిరిగి తీసుకెళ్లి దింపుతున్నారు. రానున్న రోజుల్లో కంపెనీ యూనిట్లను విస్తరించడం ద్వారా సమీప గ్రామాల్లోని మరింత మంది మహిళలకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. మరో మూడు నెలల్లో ఇంకో మూడు భవనాలు అందుబాటులోకి వస్తాయని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో పూర్తిస్థాయిలో మొత్తం 8 యూనిట్లు పని ప్రారంభిస్తాయి.

# గడువు తీరిన స్థానిక సంస్థల ఎన్నికలకు పాత విధానంలో ముందుకెళ్లొచ్చు : హైకోర్టు

హైదరాబాద్:బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను నిలిపివేసినందున గడువు తీరిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి పాత విధానం ప్రకారం ఎన్నికల సంఘం ముందుకు వెళ్లవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. రిజర్వే షన్లు 50 శాతానికి మించొద్దని తెలిపింది. స్థానిక సంస్థల కాలప రిమితి దాటినప్పుడు రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ట్రిపుల్ టెస్ట్ నిర్వహించే పరిస్థితులు లేకపోతే ఎన్నికల సంఘం ఆ దామాషా సీట్లను ఓపెన్ కేటగిరీ సీట్లుగా నోటిఫై చేసి ఎన్నికలకు వెళ్లవచ్చంటూ రాహుల్ రమేశ్ వాగ్ కేసులో సుప్రీంకోర్టు 2022లో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొంది.స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత : దీని ప్రకారం 42 శాతం జీవోను ఈ కోర్టు నిలిపివేసినందున దామాషా సీట్లను ఓపెన్ కేటగిరీ కింద నోటిఫై చేసి స్థానిక సంస్థల ఎన్నికలపై ముందుకు వెళ్లవచ్చని స్పష్టతను ఇచ్చింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ జారీ చేసిన జీవో9, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జారీ చేసిన 41,42లను , ఎన్నికల షెడ్యూలు నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్,



జస్టిస్? జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వుల పూర్తి ప్రతి శుక్రవారం చెప్పిందంటే : వికాస్‌కిషన్‌రావు గవాలి కేసును పరిగణనలోకి తీసుకుని జీవో 9, 41, 42లను నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తున్నాం. ప్రతివాదులు లేవనెత్తిన అన్ని అంశాలపై మేం ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం లేదు. ఎన్నికలకు ముందుకు వెళ్లవచ్చు. అయితే రిజర్వేషన్‌లు 50 శాతానికి మించరాదు. దామాషా సీట్లను ఓపెన్ కేటగిరీగా నోటిఫై చేసి ఎన్నికలు నిర్వహించాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9 జారీ చేసింది. దీని కారణంగా రిజర్వేషన్‌లు 67 శాతానికి చేరతాయి. జీవో జారీ చేయకముందు ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం, ఓబీసీలకు 25 శాతం మొత్తం 50 శాతం రిజర్వేషన్‌లుండగా ఇవి వికాస్ కిషన్‌రావు గవాలి కేసులో సుప్రీం కోర్టు విధించిన 50 శాతం పరిమితికి లోబడి ఉన్నాయి.ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పాటు : ఓబీసీలకు రిజర్వేషన్‌లు కల్పించే ముందు కృష్ణమూర్తి కేసులో పేర్కొన్న ట్రిపుల్ టెస్ట్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాల్సిందే. ట్రిపుల్ టెస్ట్‌కు అనుగుణంగా రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలపై సర్వే నిర్వహించడానికి ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పాటు చేసి, కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్‌లు కల్పించినట్లు రాష్ట్ర ప్రభుత్వం వాదనలు వినిపించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 శాతం పరిమితి అన్నది కఠినమైన నియమం కాదని, సవరించుకునే వెసులుబాటు ఉందని వాదించింది.

# మా జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటి

వరంగల్ జిల్లా :ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభే దాలు బయటపడ్డాయి. ఇన్‌చార్జ్ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డిపై జిల్లా మంత్రి కొండా సురేఖ భర్త, సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక రాజకీయాల్లో జోక్యం చేసుకుంటున్నారని, పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపిస్తూ ఫైరయ్యారు. ఈ మేరకు ఏఐసీసీకి ఫిర్యాదు చేసినట్లు కొండా మురళి వెల్లడించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి రెవెన్యూ, సమాచార శాఖ బాధ్యతలు చూస్తుండగా.. కొండా సురేఖ దేవాదాయ శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు.దేవాదాయ శాఖకు సంబంధించిన అంశాల్లో ముఖ్యంగా మేడారం జాతర పనుల టెండర్ల వ్యవహారంలో మంత్రి పొంగులేటి అక్రమ జోక్యం చేసుకుంటున్నారని కొండా మురళి ప్రధానంగా ఆరోపించారు. మేడారం పనుల టెండర్లను పొంగులేటి తన సొంత కంపెనీకి, సన్నిహితులకు ఇప్పించుకున్నారని ఆరోపిస్తూ ఏఐసీసీకి ఫిర్యాదు



చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అలాగే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పొంగులేటిపై ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై హైకమాండ్ నుంచి తనకు సానుకూల స్పందన వచ్చిందని కొండా మురళి వెల్లడించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా నియమించింది. అయితే.. మంత్రిగా వరంగల్ అభివృద్ధి పనుల్లో పాల్గొంటున్న పొంగులేటి.. జిల్లాలోని ఇతర మంత్రులు, ఎమ్మెల్యేల అధికార పరిధిలోకి కూడా జోక్యం చేసుకుంటూ తమకు వ్యతిరేకంగా రాజకీయం చేస్తున్నారని కొండా మురళి వర్గం ఆరోపిస్తోంది. 'ఈ జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటని' కొండా మురళి బహిరంగంగానే ప్రశ్నించారు.ముఖ్యంగా, కొండా మురళి సతీమణి కొండా సురేఖ కూడా రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలకు మధ్య విభేదాలు పెరుగుతున్న సమయంలోనే.. కొండా మురళి ఏకంగా ఇన్‌చార్జ్ మంత్రిపైనే హైకమాండ్‌కు ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల్లో పెను దుమారం సృష్టించింది. దీనిపై అధిష్ఠానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# డీజీపీకి రాజాసింగ్ లేఖ కేసులు ఎలా పెడతారని ప్రశ్న

హైదరాబాద్, అక్టోబర్ 11: హైదరాబాద్‌లో తన మీద పోలీసులు నమోదు చేసిన కేసుల వివరాలను గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బయటపెట్టారు. అక్రమ కేసులను నమోదు చేయడానికి గల కారణం ఏంటో చెప్పాలని రాష్ట్ర డీజీపీకి లేఖ రాశారు. మధ్య ప్రదేశ్‌లో జరిగిన ఓ హిందూ సభలో తాను మాట్లాడిన మాటలను పోలీసులు వక్రీకరించి కేసు నమోదు చేసారని ఫిర్యాదు చేశారు. హైరాదాబాద్ సిటీకి సంబంధం లేకుండా కేసు ఎలా పెడతారని లేఖలో ప్రశ్నించారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు. రాజాసింగ్ ఫిర్యాదుపై రాష్ట్ర పోలీసులు తీసుకునే యాక్షన్‌పై ఉత్కంఠ నెలకొంది.రాజాసింగ్‌పై నమోదైన పోలీస్ స్టేషన్ వివరాలు ఇలా ఉన్నాయి. కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్, కాలా పత్తర్ పోలీస్ స్టేషన్, నాంపల్లి పోలీస్ స్టేషన్, శాలిబండ పోలీస్ స్టేషన్, సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్, భవానీ నగర్ పోలీస్ స్టేషన్, కామాటిపుర పోలీస్ స్టేషన్, హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్, అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్, బోరబొండ పోలీస్ స్టేషన్, హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్, మాదన్నపేట పోలీస్ స్టేషన్, గోల్కొండ పోలీస్ స్టేషన్, ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్, కుల్సుంపుర పోలీస్ స్టేషన్, పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్, నాంపల్లి పోలీస్ స్టేషన్, గుడి మల్కాపూర్ పోలీస్ స్టేషన్, బేగంపేట పోలీస్ స్టేషన్, తలాబ్ కట్ట బజార్ పోలీస్ స్టేషన్, చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్, మదనపేట పోలీస్ స్టేషన్ 2వ ఫిర్యాదు, బస్వకళ్యాణ్ కర్ణాటక పోలీస్ స్టేషన్, మలక్‌పేట పోలీస్ స్టేషన్, తాండూర్ పోలీస్ స్టేషన్, బీదర్ కర్ణాటక పోలీస్ స్టేషన్, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్, బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్, బహదూర్‌పుర పోలీస్ స్టేషన్.. ఇలా మొత్తం 31 పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు.





# భాగ్యనగరంలో బయటపడ్డ మరో భారీ స్కాం

హైదరాబాద్, అక్టోబరు11: భాగ్యనగరంలో మరో భారీ స్కాం వెలుగులోకి వచ్చింది. ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్లు కేటాయించి మోసానికి పాల్పడ్డాడు అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి . అధికారులకి అనుమానం వచ్చి కూపీలాగితే ఆయన డొంక కదిలింది.ఈ మేరకు డీసీ శ్రీనివాస్ రెడ్డిపై చర్యలకు సిద్ధమయ్యారు జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ . విజిలెన్స్ విచారణ చేయించి రిపోర్ట్ తెప్పించుకున్నారు కమిషనర్. డీసీ శ్రీనివాస్ రెడ్డి అక్రమంగా ఇంటి నెంబర్లు కేటాయించినట్లు విజిలెన్స్ రిపోర్ట్ తేల్చింది. కోర్టు వివాదాల్లో ఉన్న భూమికి సెల్ఫ్ అసెస్‌మెంట్ ద్వారా 10 పెద్ద బిల్డింగ్స్ ఉన్నట్లు ఇంటి నంబర్స్ కేటాయించారు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి.అల్వాల్‌లోని 573, 574 సర్వే నంబర్స్‌లో ఖాళీ స్థలానికి ఇంటి నంబర్స్ కేటాయించి ప్రాపర్టీ ట్యాక్స్ నంబర్స్‌ని కేటాయించారు అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి. ఇంటి నెంబర్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్కెచ్ వేశారు. ఫేక్ ఇంటి నెంబర్లతో కేటాయించిన ప్రాపర్టీ ట్యాక్స్ నంబర్స్‌ని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ రద్దు చేశారు . ఈ క్రమంలో అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డిపై జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, స్టేట్ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విచారణలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్ వ్యవహారం బయటపడింది.




# తెలంగాణ బంద్ కిషన్ రెడ్డిని కలిసిన ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్, అక్టోబర్ 11: తెలంగాణ స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చింది. ఇందుకు నిరసనగా బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య ఈనెల 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసింది. ఈ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. అందులో భాగంగా తెలంగాణ బంద్‌కు బీజేపీ మద్దతు కోరారు ఎంపీ. ఇదే విషయంపై (శనివారం) కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో ఆర్.కృష్ణయ్య భేటీ అయ్యారు. అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడం, ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ.. ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తామని తెలిపారు.అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహించనున్న ట్లు చెప్పారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కోర్టులు జోక్యం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీ సంఘాలు ఇప్పటికే పెద్ద ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు.



# రామగుండం ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు ముందడుగు



రామగుండం : ప్రజలకు శుభవార్త.. రామగుండం ఎయిర్‌పోర్టు కల నిజం దిశగా ముందడుగు పడింది. ఈ ఎయిర్‌పోర్టు కోసం రూ.40.53 లక్షలు మంజూరు చేసి, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు ప్రీ ఫీజిబిలిటీ స్టడీ ఫీజు చెల్లించింది. ఈ విషయాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఇది రామగుండం ఎయిర్‌పోర్టు స్థాపనకు ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.పెద్దపల్లి జిల్లా అనంతరం మండలంలోని 591 ఎకరాల భూమిపై గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు ప్రతిపాదనపై ఈ స్టడీ జరగనుందని గడ్డం వంశీకృష్ణ తెలిపారు. రామగుండం ఎయిర్‌పోర్టు ద్వారా పెద్దపల్లి ప్రజలకు, సింగరేణి సిబ్బందికి, విద్యార్థులు, వ్యాపార వర్గాలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు గంటల కొద్దీ ప్రయాణం చేసే అవసరం లేకుండా ప్రత్యక్ష కనెక్టివిటీ ఏర్పడుతుందని అన్నారు. దీనివల్ల నూతన ఆర్థిక, పారిశ్రామి అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రీ ఫీజిబిలిటీ స్టడీ పూర్తయ్యాక సెంటర్ ఫిజిబిలిటీ స్టడీ ఉంటుందని గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

# జైస్వాల్ శతక జోరు



భారత్, వెస్టిండీస్ మధ్య ఢిల్లీ వేదికగా శుక్రవారం నుంచి మొదలైన రెండో టెస్టులో తొలి రోజే భారత్ పటిష్ట స్థితిలో నిలిచింది. యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ తన కెరీర్‌లో ఐదో 150ం స్కోరుతో గర్జించగా.. జట్టులో స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి యత్నిస్తున్న సాయి సుదర్శన్ కళాత్మక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. సాయి తృటిలో తొలి శతకాన్ని కోల్పోయినా జైస్వాల్‌తో కలిసి రెండో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. జైస్వాల్, గిల్ క్రీజులో ఉండగా చేతిలో మరో 8 వికెట్లు ఉండటంతో రెండో రోజు భారత్ భారీ స్కోరు చేయకుండా అడ్డుకోవడం విండీస్‌కు శక్తికి మించిన పనే!ఢిల్లీ: క్రీజులో కుదురుకుంటే భారీ స్కోర్లు చేసే అలవాటు కల్గిన యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (253 బంతుల్లో 173 నాటౌట్, 22 ఫోర్లు) మరోసారి చెలరేగడంతో ఢిల్లీలో వెస్టిండీస్‌తోమొదలైన రెండో టెస్టులో భారత్ తొలిరోజే పటిష్ట స్థితిలో నిలిచింది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ టెస్టులో జైస్వాల్ అజేయ శతకానికి తోడు సాయి సుదర్శన్ (165 బంతుల్లో 87, 12 ఫోర్లు), కేఎల్ రాహుల్ (38) రాణించడంతో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి టీమ్‌ఇండియా 90 ఓవర్లకు 2 వికెట్లు మాత్రమే నష్టపోయి 318 రన్స్ చేసింది. జైస్వాల్‌తో పాటు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (20 నాటౌట్) క్రీజులో ఉన్నాడు. విండీస్ బౌలర్లలో స్పిన్నర్ జొమెల్ వారికన్ (2/60) మినహా మిగిలినవారంతా తొలి రోజు రిక్తహస్తాలతో వెనుదిరిగారు.నెమ్మదిగా ఆరంభించి.ఇన్నింగ్స్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచే జైస్వాల్.. ఢిల్లీలో అందుకు భిన్నంగా బ్యాటింగ్ చేశాడు. క్రీజులో నిలదొక్కుకునేదాకా బ్యాట్‌ను ఝుళిపించని అతడు.. అర్ధ శతకం తర్వాత తనలోని అసలు ఆటను బయటకు తీశాడు. తొలి సెషన్‌లో రాహుల్ అడపాదడపా బౌండరీలు బాదినా జైస్వాల్ మాత్రం పూర్తి నియంత్రణతో బ్యాటింగ్ చేశాడు. దీంతో భారత ఇన్నింగ్స్ నెమ్మదిగానే మొదలైంది. ఐదు బౌండరీలతో పాటు ఒక సిక్సర్‌తో అలరించిన రాహుల్.. వారికన్ వేసిన తొలి (ఇన్నింగ్స్ 18వ) ఓవర్లోనే ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. అతడి స్థానంలో వచ్చిన సాయి కూడా నెమ్మదిగానే ఆడటంతో మొదటి సెషన్‌లో భారత్ 28 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 94 పరుగులే చేయగలిగింది.దూకుడు పెంచి.భోజన విరామం తర్వాత సీల్స్ వేసిన మొదటి ఓవర్లోనే మూడు బౌండరీలతో 82 బంతుల్లో జైస్వాల్ హాఫ్ సెంచరీ పూర్తయింది. మరో ఎండ్‌లో సాయి కూడా స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. పియరె వేసిన 45వ ఓవర్లో బంతిని మిడాఫ్ దిశగా తరలించిన సాయి తన కెరీర్‌లో రెండో అర్ధ శతకాన్ని నమోదుచేశాడు. డ్రింక్స్ విరామం తర్వాత ఈ జోడీ జోరు పెంచింది. ఫిలిప్ బౌలింగ్‌లో రెండు బౌండరీలతో 90లలోకి వచ్చిన జైస్వాల్ పియరె ఓవర్లో డబుల్‌తో తన కెరీర్‌లో ఏడో శతకాన్ని పూర్తిచేశాడు. మొదటి 50 రన్స్ కోసం 82 బంతులాడిన అతడు.. తర్వాత ఫిఫ్టీని 63 బంతుల్లోనే బాదేశాడు. 48 ఇన్నింగ్స్‌ల్లోనే అతడు ఏడు సెంచరీలు నమోదుచేయడం గమనార్హం.రెండో సెషన్‌లో 30 ఓవర్లు ఆడిన జైస్వాల్, సాయి.. 126 రన్స్ జోడించారు. కళాత్మక ఆటతో మెప్పించిన సాయి.. తన ఇన్నింగ్స్‌లో ఒక్క చెత్త షాట్ కూడా లేకుండా ఆడి టీమ్ మేనేజ్‌మెంట్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాడు. అయితే సెంచరీకి 13 పరుగుల దూరంలో ఉండగా వారికన్ అతడిని వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో భారత్ రెండో వికెట్ కోల్పోయింది. సాయి, జైస్వాల్ రెండో వికెట్‌కు 193 పరుగులు జతచేయడం విశేషం. సాయి నిష్క్రమించినా కెప్టెన్ గిల్ అండతో జైస్వాల్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి ద్విశతకానికి 27 రన్స్ దూరంలో నిలిచాడు.

# గోల్డ్ లోన్ మార్కెట్ దూకుడు మార్చి నాటికి 15 లక్షల కోట్లకు




దేశంలో సంఘటిత గోల్డ్ లోన్ మార్కెట్ వచ్చే ఏడాది మార్చికల్లా రూ.15 లక్షల కోట్లకు చేరవచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తున్నది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లకు పోటీగా ఇప్పుడు బ్యాంకులు గోల్డ్ లోన్లను మంజూరు చేస్తున్నాయని ఇక్రా చెప్తున్నది. ఈ క్రమంలోనే 2026 మార్చి ఆఖరునాటికి భారతీయ ఆర్గనైజ్డ్ గోల్డ్ లోన్ మార్కెట్ వాల్యూ రూ.15 లక్షల కోట్లను తాకగలదని పేర్కొన్నది. నిజానికి గత ఏడాది సెప్టెంబర్‌లో ఈ మార్కును అందుకోవాలంటే 2027 మార్చిదాకా సమయం పడుతుందని ఇక్రా అంచనా వేసింది. అయితే ఏడాదిలోనే ఆ అంచనాను ఏడాది తగ్గించడం గమనార్హం. ఇక 2027 మార్చికల్లా మార్కెట్ విలువ రూ.18 లక్షల కోట్లకు వెళ్లవచ్చని ఇప్పుడు అంటున్నది. ఈ ఏడాది మార్చి చివరినాటికి గోల్డ్ లోన్లకు సంబంధించి అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) రూ.11.8 లక్షల కోట్లుగా ఉన్నది.కిలో వెండి రూ.1,71,500వెండి ధర శుక్రవారం ఒక్కరోజే కిలో రూ.8,500 ఎగబాకింది. ఢిల్లీలో మునుపెన్నడూ లేనివిధంగా రూ.1,71,500గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్, దేశీయంగా సాధారణ కొనుగోలుదారులతోపాటు పరిశ్రమల నుంచి ఆదరణ పెరగడం.. రేట్లను ఎగదోస్తున్నాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఈ క్రమంలోనే గత 3 రోజుల్లోనే కిలో ధర రూ.17,500 పెరిగినట్టు గుర్తుచేస్తున్నది. మరోవైపు బంగారం ధర స్వల్పంగా తగ్గింది. ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.600 దిగి రూ.1,26,000 పలికింది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం రూ.440 తగ్గి రూ.1,23,710గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రూ.400 దిగి రూ.1,13,400గా నమోదైంది. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 16.61 డాలర్లు ఎగసి 3,992.80 డాలర్లుగా ఉన్నది. ఔన్స్ సిల్వర్ 50.01 డాలర్లు పలికింది.ధరల్ని ఎగదోస్తున్న పాలిటిక్స్‌ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల్లో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు.. రోజురోజుకూ బంగారం ధరల్ని పరుగులు పెట్టిస్తున్నాయి. ఇన్నాళ్లూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపే అనుకుంటే. జపాన్, బ్రిటన్ రాజకీయ నాయకులు సనే తకైచి, నిగెల్ ఫారెగ్ తదితరులూ గోల్డ్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నారు. దేశ అప్పులు, వడ్డీరేట్లు, జీడీపీ అంశాల్లో వారి ఆలోచనలు.. ఆ దేశాల సెంట్రల్ బ్యాంకులనూ ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఏ దేశ ఆర్థిక వ్యవస్థల్లోనైనా ఆ దేశ సెంట్రల్ బ్యాంక్‌ల పాత్ర కీలకం అన్న విషయం తెలిసిందే. దేశ రాజకీయ, ఆర్థిక అంశాలు సెంట్రల్ బ్యాంక్‌ల నిర్ణయాలను తప్పక ప్రభావితం చేస్తాయి. వడ్డీరేట్లు సహా ఇతర ద్రవ్యపరమైన నిర్ణయాల్లో ఈ ప్రభావాన్ని ప్రస్ఫుటంగా చూడవచ్చు. ఈ క్రమంలో రాబోయే రాజకీయ మార్పులు.. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల ద్రవ్యవిధానాలను, బాండ్-స్టాక్ మార్కెట్లు, కరెన్సీ విలువల్ని అస్థిరపర్చే వీలుందన్న అంచనాలతో పసిడి ధరలు దూసుకుపోతున్నాయి. జపాన్‌లో సనే తకైచీ.. ఆ దేశ రాజకీయాల్లో కీలకం కాబోతున్నారన్న వార్తలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం తొలిసారి 4 వేల డాలర్లు పలకడం గమనార్హం. పరిస్థితులు ఇలాగే ఉంటే ధరలు ఇంకా పెరుగుతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# విండీస్ తో టెస్టు చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా



ఢిల్లీ వేదికగా ఇండియా , వెస్టిండీస్ ల మధ్య రెండో టెస్టు మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ లో భారత్ బ్యాటింగ్ లో అదరగొడుతుంది. జైస్వాల్, సాయి సుదర్శన్ అదిరిపోయే ప్రదర్శన్ ఇవ్వడంతో తొలి రోజు ఇండియా భారీ స్కోర్ చేసింది. ప్రస్తుతం క్రీజులో జైస్వాల్, కెప్టెన్ శుభ్ మన్ గిల్ ఉన్నారు. ఇది ఇలా ఉంటే..ఈ మ్యాచ్ ద్వారా టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అరుదైన రికార్డు సృష్టించాడు. అంతేకాక 93 ఏళ్లలో ఒక్కే ఒక్కడి బుమ్రా నిలిచాడు. మరి.. ఆయన సృష్టించిన రికార్డు ఏమిటి.. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.శుక్రవారం వెస్టిండీస్‌తో ఢిల్లీ వేదికగా ప్రారంభమైన రెండో టెస్ట్‌తో బుమ్రా ఓ ఫీట్ సాధించాడు. 93 ఏళ్ల భారత క్రికెట్ చరిత్రలోనే మూడు ఫార్మాట్లలో 50 మ్యాచ్‌లు ఆడిన ఏకైక ఇండియన్ పేసర్‌గా నిలిచాడు. వెస్టిండీస్ తో జరిగే రెండో టెస్టు బుమ్రాకు 50వ టెస్ట్ మ్యాచ్. బుమ్రా ఇప్పటి వరకు 75 టీ20లు, 89 వన్డేలు, 50 టెస్ట్‌లు ఆడాడు. ఓవరాల్‌గా ఈ ఘనత సాధించిన ఏడో టీమిండియా ప్లేయర్ గా బుమ్రా నిలిచాడు.మూడు ఫార్మాట్లలో 50 మ్యాచ్‌లు ఆడిన భారత ఆటగాళ్ల జాబితాలో బుమ్రా కన్న ముందు మిస్టర్ కూల్ మహేంద్ర సింగ్ ధోనీ, కింగ్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, కేఎల్ రాహుల్‌లు ఉన్నారు. టెస్ట్‌లో ఏడుగురు భారత పేసర్లు మాత్రమే 50 ప్లస్ టెస్ట్ మ్యాచ్‌లు ఆడారు. ఈ జాబితాలో 131 మ్యాచ్‌లతో కపిల్ దేవ్ టాప్ ప్లేస్ లో ఉన్నారు. ఆయన తర్వాత ఇషాంత్ శర్మ(105), జహీర్ ఖాన్(92), మహమ్మద్ షమీ(64), జవగళ్ శ్రీనాథ్(67), ఉమేశ్ యాదవ్(57), బుమ్రా(50) ఉన్నారు. ఇప్పటి వరకు బుమ్రా 93 టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లో 222 వికెట్లు తీసాడు. ఇందులో 15 సార్లు ఐదు వికెట్ల సాధించాడు.

# సొంతూర్లోనే బిజినెస్ చేయాలంటే దీన్ని మించిది లేదు లక్షల్లో లాభాలు



ఉన్న ఊర్లోనే హాయిగా గౌరవంగా బ్రతికే ఒక సూపర్ బిజినెస్ ఉంటే ఎంత బాగుంటుంది. అయితే ఆ బిజినెస్ డైరీ ఫామ్. చదువుకుని గేదెలు కాసుకోవాలా అని కొంతమంది అనొచ్చు.. కానీ, ఈ బిజినెస్‌లో లాభాల గురించి తెలిస్తే మాత్రం ఈ మాట అనరు. సింగల్ టైం ఇన్వెస్ట్మెంట్. చాలా కాలం వరకు ఇన్కమ్ గ్యారంటీ. ఒక్కసారి లాభాల బాట పట్టాక మీకు ఆదాయం పెరగటమే కానీ తగ్గటం అంటూ ఉండదు. అంత మంచి బిజినెస్ ఇది. పాలకి, పాల ఉత్పత్తులకు ఎంత డిమాండ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి డైరీ ఫామ్ బిజినెస్ పెట్టాలంటే ఏం కావాలో? ఎలా మొదలుపెట్టాలో ఇప్పుడు తెలుసుకుందాం..డైరీ ఫార్మ్ పెట్టాలంటే కావాల్సింది స్థలం. మీరు ఒక 10 గేదెలతో డైరీ పెట్టాలనుకుంటే అందుకోసం ముందుగా ఒక ఎక్కువ ఎత్తులో ఒక షెడ్ నిర్మించుకోవాలి. స్థలం సొంతమైతే బెటర్. లీజుకు తీసుకుని డైరీ పెడితే ఖర్చు పెరుగుతుంది. అయితే షెడ్ పైన మాత్రం ఎక్కువ పెట్టుబడి పెట్టవద్దు. షెడ్ సింపుల్ గా వేసిన సరిపోతుంది. ఇక నీటికోసం, దాణా వెయ్యటానికి తగిన ఏర్పాట్లు చేస్తే మంచిది. షెడ్ రెడీ చేసుకున్న తరువాత మనకు పశువులను కొనవలిసి ఉంటుంది. అవి కూడా ఈనెందుకు సిద్ధంగా ఉన్న బర్రెలను తీసుకుంటే మంచిది. గేదెల ధర ఒక్కోటి రూ.70 వేల వరకు ఉంటుంది. అయితే ఎక్కువ పాలిచ్చే మెహసానా, ముర్రా, హర్యానా జాతుల గేదేలయితే ఒక లక్షా ముప్పయ్ వేల వరకు ఖర్చు పెట్టాల్సి రావొచ్చు.ఇతర ఖర్చులు.డైరీ ఫామ్‌లో మరో ముఖ్యమైన ఖర్చు దాణా. పశుగ్రాసం బయట నుండి కొని తెచ్చుకోవచ్చు అదే మీకు ఒక రెండు ఎకరాల భూమి ఉన్నట్టయితే పశు గ్రాసం పై పెట్టే ఖర్చు తగ్గుతుంది. పచ్చిగడ్డి, ఎండు గడ్డి పెట్టొచ్చు. వీటితో పాటు వాటికీ రోజు వాటికీ ప్రత్యేకంగా తయారు చేసిన కాంసన్ట్రేట్ ఫీడ్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ఫీడ్ కోసం మొక్క జొన్న పొడి, గోధుమ బ్రాన్, నూనె గింజల పిండి (కాటన్‌సీడ్ కేక్, గ్రౌండ్నట్ కేక్) వంటి పదార్థాలతో దీన్ని తయారు చేస్తారు. ఇవేకాకుండా వీటికి తోడు వేరుశనగ గింజలు, శనగ పొడి వంటివి వాడితే పాల ఉత్పత్తి పెరుగుతుంది. ఈ మేతకు అయ్యే ఖర్చు కొంచెం ఎక్కువగానే ఉంటుంది.మ్యాన్ పవర్.10 గేదెల ఫార్మ్ కోసం ఒక ఇద్దరు వర్కర్లు (మీరు కూడా పని చేసేలా అయితే) అవసరం ఉంటుంది. ఇక మీ ఫార్మ్ రేంజ్ ను బట్టి ఫీడ్ కట్టర్, ప్యాకింగ్ మెషిన్ వంటి వాటికి ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ఫీడ్ కట్టర్ 10 వేల నుండి మొదలవుతుంది. మొత్తం ఖర్చులు చూసుకుంటే షెడ్ కోసం ఒక 1 లక్షా 50 వేలు, గేదెలు కొనడానికి 10 గేదెలకు దాదాపు 12 లక్షలు, ఇక ఫీడ్ కటింగ్ మెషిన్ కోసం ఒక 20 వేల రూపాయల వరకు ఖర్చు పెట్టాల్సి ఉండొచ్చు. ఈ ఫీడ్ కటింగ్ మెషిన్లలో చాలా ఎక్కువ ధరవి కూడా అందుబాటులో ఉన్నాయి, కానీ స్టార్టింగ్ లో బేసిక్ మెషిన్ సరిపోతుంది. ఇక ఫీడ్ కోసం, వర్కర్ల జీతాల కోసం మీకు నెలకు ఒక 35 వేల రూపాయల ఖర్చు రావొచ్చు. సో మీరు ఒక 10 గేదెలతో డైరీ ప్రారంబించాలనుకుంటే మీకు 15 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. ఒకసారి పెట్టుబడి పెడితే మీకు 6 నెలల్లో మీరు పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుంది.

# రోహిత్ భారీ సిక్స్ తన సొంత లంబోర్గిని కారు అద్దాలు బ్రేక్



టీమిండియా మాజీ కెప్టెన్, డాషింగ్ బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మ ముమ్మరంగా సాధన చేస్తున్నాడు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం జోరుగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. మాజీ సహచరుడు అభిషేక్ నాయర్ ఆధ్వర్యంలో ముంబైలోని శివాజీ స్టేడియంలో శుక్రవారం రెండు గంటల పాటు సాధన చేశాడు. భారీ షాట్లు కొట్టేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో రోహిత్ కొట్టిన ఓ భారీ సిక్స్ తన లంబోర్గిని కారు అద్దాలను బద్దలు చేసింది.రోహిత్‌తో పాటు మరికొందరు ఆటగాళ్లు కూడా ప్రాక్టీస్ చేస్తున్నారు ఆస్ట్రేలియాతో ఈ నెల 19వ తేదీ నుంచి మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కాబోతోంది. తొలి వన్డే పెర్త్‌లో జరగబోతోంది. శుభ్‌మన్ గిల్ టీమిండియా వన్డే కెప్టెన్‌గా ఎంపికైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టీమిండియా వెస్టిండీస్‌తో స్వదేశంలో టెస్ట్ సిరీస్ ఆడుతోంది. రోహిత్‌ను టీమిండియా వన్డే కెప్టెన్సీ నుంచి తొలగించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత టీమిండియా తరఫున రోహిత్ ఆడడం ఇదే మొదటిసారి.ఆస్ట్రేలియా వన్డే టోర్నీలో ఫామ్ పైనే రోహిత్ భవితవ్యం ఆధారపడి ఉంటుంది. 2027 ప్రపంచకప్ వరకు కొనసాగాలని రోహిత్, అతడి అభిమానులు కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రోహిత్ దాదాపు 20 కిలోల బరువు తగ్గి ఫిట్‌గా మారిపోయాడు. కాగా, శుక్రవారం శివాజీ పార్క్‌లో రోహిత్ శర్మ ప్రాక్టీస్‌ను చూసేందుకు అభిమానులు పోటెత్తారు

# ఈక్విటీల కంటే బంగారమే ముద్దు



న్యూఢిల్లీ: మన దేశంలో పసిడి నిల్వలు ఏటేటా పెరిగిపోతున్నాయి. ఈ ఏడాది జూన్ నెలాఖరు నాటికి మన దేశంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ), ప్రజల వద్ద 34,600 టన్నుల పసిడి నిల్వలు ఉన్నట్టు అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ ఒక నివేదికలో తెలిపింది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం చూస్తే దీని విలువ 3,78,500 కోట్ల డాలర్లు. రూపాయల్లో చెప్పాలంటే ఇది దాదాపు రూ.335.69 లక్షల కోట్లకు సమానం. ప్రస్తుతం భారత కుటుంబాలు ఈక్విటీ మార్కెట్లో ఇన్వెస్ట్ చేసిన 1,18,500 కోట్ల డాలర్ల కంటే ఇది 3.1 రెట్లు ఎక్కువ. జీడీపీపరంగా చూసినా పసిడి విలువ ప్రస్తుత జీడీపీలో 88.8 శాతం వరకు ఉంటుందని మోర్గాన్ స్టాన్లీ నివేదిక తెలిపింది.వినియోగంలో రెండో స్థానం: ప్రస్తుతం ప్రపంచ పసిడి డిమాండ్‌లో చైనా తర్వాత మన దేశం రెండో స్థానంలో ఉంది. గత ఐదేళ్ల డేటాను పరిశీలిస్తే ప్రపంచ వార్షిక పసిడి కొనుగోళ్లలో చైనా 28 శాతం కొనుగోలు చేస్తుంటే, మన దేశం 26 శాతం వరకు కొనుగోలు చేస్తోందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యుజీసీ) ఒక నివేదికలో తెలిపింది. మన దేశంలో పసిడి నిల్వలు పెద్దగా లేవు. దీంతో దేశ అవసరాల్లో దాదాపు 99 శాతానికి దిగుమతులే దిక్కు. భారత్ ఎంత లేదన్నా ఏటా 750 నుంచి 840 టన్నుల పసిడిని దిగుమతి చేసుకుంటోంది.కారణాలు: మన దేశంలో పండగొచ్చినా, పబ్బమొచ్చినా చిన్నమెత్తు బంగారమైనా లేకుండా ఏ కార్యక్రమమూ పూర్తి కాదు. ఇక ధనత్రయోదశి రోజైతే బంగారం షాపులన్నీ కిటకిటలాడుతుంటాయి. ధర ఎంత పెరిగినా, తాహతుకు తగ్గట్టు కొద్దో గొప్పో బంగారం కొని పెట్టుకోవడం మధ్య, సంపన్న వర్గాల సంప్రదాయం. దీనికి తోడు ఇటీవల పెట్టుబడి లాభాల కోసం బంగారం కొని పెట్టుకునే వారి సంఖ్యా పెరిగి పోయింది. ప్రస్తుతం దేశంలో అమ్ముడయ్యే బంగారంలో 30 శాతం బిస్కెట్లు, కడ్డీలు, నాణేల రూపంలో అమ్ముడవుతోంది. వీటిని కొనేవారిలో ఎక్కువ మంది పెట్టుబడి లాభాల కోసం కొనేవారే. ఆర్థిక అనిశ్చితి, అంతర్జాతీయ ఉద్రిక్తతలు, స్టాక్ మార్కెట్ ఆటుపోట్లు, ద్రవ్యోల్బణం కూడా చాలా మంది ఇన్వెస్టర్లను పసిడి వైపు చూసేలా చేస్తున్నాయి.బంగారం రుణ మార్కెట్ రూ.15 లక్షల కోట్లు.దేశంలో పసిడి నిల్వలతో పాటు బంగారాన్ని కుదువ పెట్టుకుని అప్పులిచ్చే మార్కెట్ కూడా పెరిగిపోతోంది. వచ్చే ఏడాది మార్చి నాటికి సంఘటిత రంగంలోని ఈ మార్కెట్ రూ.15 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఇక్రా రేటింగ్ సంస్థ అంచనా. గతంలో అంచనా వేసిన దాని కంటే ఇది ఒక ఏడాది తక్కువ. 2027 మార్చి నాటికి ఇది మరింత విస్తరించి రూ.18 లక్షల కోట్ల స్థాయికి చేరే అవకాశం ఉందని తెలిపింది. రేసు గుర్రంలా పరుగెడుతున్న బంగారం ధరను దృష్టిలో ఉంచుకుని గత ఏడాది సెప్టెంబరులో విడుదల చేసిన తమ అంచనాలను సవరిస్తున్నట్టు ఇక్రా తెలిపింది.బ్యాంకులదే అగ్రస్థానం: రుణాలివ్వటంలో బ్యాంకింగేతర ఆర్థికేతర సంస్థ (ఎన్‌బీఎఫసీ)లతో పోలిస్తే బ్యాంకులు ముందున్నాయి. 2020 -25 మ?ధ్య కాలంలో సంఘటిత రంగంలోని ఎన్‌బీఎఫసీల పసిడి రుణాల మార్కెట్ ఏటా సగటున 20 శాతం చొప్పున పెరిగితే, బ్యాంకుల పసిడి రుణాల వితరణ 26 శాతం చొప్పున పెరిగింది. దీంతో ఈ ఏడాది మార్చి నాటికి పసిడి రుణాల మార్కెట్ రూ.11.8 లక్షల కోట్లు అందులో బ్యాంకుల వాటా 82 శాతానికి చేరినట్టు ఇక్రా తెలిపింది.

# విజయ్ దేవరకొండ కొత్త సినిమా ప్రారంభం



విజయ్ దేవరకొండ అభిమానులకు గుడ్ న్యూస్! 'కింగ్డమ్' మూవీ తర్వాత కొంత గ్యాప్ తీసుకున్న విజయ్ దేవరకొండ, తన తదుపరి సినిమాను లాంఛనంగా ప్రారంభించాడు. దిల్ రాజు నిర్మాణంలో, 'రాజావారు రాణిగారు' ఫేమ్ రవి కిరణ్ కోలా దర్శకత్వంలో ఈ ప్రాజెక్ట్ తెరెకెక్కనుంది. మాస్ యాక్షన్, రూరల్ డ్రామా నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రం ప్రారంభ వేడుక శనివారం హైదరాబాద్‌లో సైలెంట్‌గా జరిగింది. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచే అంచనాలు నెలకొన్నాయి. "కత్తి నేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే.." అనే పంచ్ లైన్‌తో, కత్తి పట్టుకున్న రక్తంతో తడిచిన చేయి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఇప్పటికే విడుదల చేసి ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచారు. సినిమా రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో నడవనుందని విజయ్ గతంలో వెల్లడించాడు. ఈ సినిమా ఓపెనింగ్ ఈవెంట్‌కి మూవీ యూనిట్ అంతా హాజరవగా, అక్కడ నుంచి లీకైన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రత్యేకంగా ఈ ఈవెంట్‌కి కీర్తి సురేష్ హాజరుకావడం, ఈ సినిమాలో ఆమెనే హీరోయిన్ అని గట్టి సంకేతాలు ఇస్తోంది. గతంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఉండనుందని రూమర్లు రాగా, ఇప్పుడు ఈ పిక్‌తో క్లారిటీ వచ్చినట్టే అని అంటున్నారు. స్క్రిప్ట్ వర్క్ పూర్తైన నేపథ్యంలో త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. విజయ్ దేవరకొండ మాస్ మేనరిజం, బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్టు మరోసారి పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనపించనున్నారని టాక్. ఇక కీర్తి సురేష్ వంటి టాలెంటెడ్ నటితో ఈ జోడీ ఫ్రెష్ ఫీల్ ఇవ్వడంతో పాటు సినిమా క్రేజును పెంచుతోంది. 'లైగర్', 'ఖుషి' లాంటి సినిమాల తర్వాత విజయ్ దేవరకొండకు సరైన హిట్ దక్కలేదు. అయితే ఈసారి దర్శకుడు, కథతో పాటు బలమైన టెక్నికల్ టీమ్‌ను రెడీ చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌తో విజయ్ మళ్లీ ఫామ్‌లోకి వస్తాడా? అన్న ఆసక్తికర ప్రశ్నకు సమాధానం త్వరలోనే లభించనుంది. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ మూవీపై అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# మూవీపై క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన అట్లీ కొత్త ప్రపంచాన్ని చూడబోతున్నారు



పాన్ ఇండియా సినిమాల క్రేజ్ పెరుగుతున్న నేపథ్యంలో ప్రముఖ కోలీవుడ్ దర్శకుడు అట్లీ మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అతని కొత్త చిత్రం 'ఒక సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఈ సినిమాలో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, బాలీవుడ్ సూపర్ స్టార్ దీపికా పదుకొనే ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. కీలక పాత్రలలో మృణాళ్ ఠాకూర్, రష్మిక మందన్న, జాన్వి కపూర్ లాంటి ప్రముఖ హీరోయిన్స్ కూడా కనిపించనున్నారనే టాక్ వినిపిస్తుంది. అయితే రీసెంట్‌గా బెంగళూరులో జరిగిన పికిల్‌బాల్ టోర్నమెంట్‌కు ప్రత్యేక అతిథిగా హాజరయ్యాడు అట్లీ. ఈ క్రమంలో అట్లీ మీడియాతో మాట్లాడుతూ, ఈ సినిమా షూటింగ్ బాగానే సాధారణ సినిమాల్లా కాదు. ఈ జానర్‌కు ప్రత్యేకమైన మార్గదర్శకాలు లేవు కనుక మేమే దారి సృష్టిస్తున్నాం. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం" అని ఆయన చెప్పారు. ఈ భారీ బడ్జెట్ చిత్రంతో రిస్క్ చేస్తున్నారా అని అడిగితే అట్లీ మాట్లాడుతూ. ఇది నాకు రిస్క్ కాదు, నేను ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో ఎంజాయ్ చేస్తున్నాను. ఇది పూర్తిగా కొత్తదనంగా ఉంటుంది, ప్రేక్షకుల చూసే విధానాన్ని మారుస్తుంది. వాళ్లను ఆకర్షించేలా చిత్రాన్ని రూపొందిస్తున్నాం" అని స్పష్టం చేశారు. సాంకేతికంగా అత్యాధునిక టెక్నాలజీ వాడుతూ, అద్భుతమైన విజువల్స్ తో సినిమాను రూపొందిస్తున్నట్లు అట్లీ పేర్కొన్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం సాయి అభ్యంకర్ అందిస్తున్నారు. ప్రేక్షకులు ఇప్పటి వరకు చూడని కొత్త ప్రపంచాన్ని తెరపై చూపించే అవకాశం ఉన్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. కొన్ని నెలల్లో మరిన్ని అప్‌డేట్లు వెలువడనుండగా, టీజర్ కూడా త్వరలో విడుదల కానుంది అని చిత్ర బృందం తెలిపింది. ఈ కొత్త సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉంది.

# ఇంతందాన్ని పట్టించుకోని అదృష్టం




అందంతో ప్రస్తుతం సోషల్ మీడియానే హీటెక్కిస్తున్న చిన్నది శ్రద్ధా దాస్. అటు ట్రెడిషనల్.. ఇటు గ్లామర్ లుక్స్ లో నిత్యం క్రేజీ క్రేజీ ఫోటోషూట్లతో మెంటలెక్కిస్తుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. నేవి బ్లూ సింపుల్ చీరకట్టులో వయ్యారాలతో మెస్మరైజ్ చేస్తుంది ఈ సొగసరి. శ్రద్ధా దాస్... తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. దాదాపు 20 ఏళ్లుగా సినీరంగంలో రాణిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. ఇప్పటివరకు సరైన బ్రేక్ అందుకోలేదు. అప్పుడప్పుడు అవకాశాలు వస్తున్నప్పటికీ సరైన స్టార్ డమ్ కోసం ఇంకా ఎదురుచూస్తుంది ఈ బ్యూటీ. శ్రద్ధా దాస్... తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. దాదాపు 20 ఏళ్లుగా సినీరంగంలో రాణిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. ఇప్పటివరకు సరైన బ్రేక్ అందుకోలేదు. అప్పుడప్పుడు అవకాశాలు వస్తున్నప్పటికీ సరైన స్టార్ డమ్ కోసం ఇంకా ఎదురుచూస్తుంది ఈ బ్యూటీ. 40 ఏళ్లకు చేరువలో ఉన్న ఈ వయ్యారి.. చెక్కు చెదరని గ్లామర్ సొగసులతో కుర్రాళ్ల గుండెల్లో సెగలు రేపుతున్నారు. దసరా ఫెస్టివల్ సందర్భంగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. చీరకట్టులోమరింత అందంగా కనిపిస్తూ కవ్విస్తుంది ఈ అమ్మడు. 40 ఏళ్లకు చేరువలో ఉన్న ఈ వయ్యారి.. చెక్కు చెదరని గ్లామర్ సొగసులతో కుర్రాళ్ల గుండెల్లో సెగలు రేపుతున్నారు. దసరా ఫెస్టివల్ సందర్భంగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. చీరకట్టులోమరింత అందంగా కనిపిస్తూ కవ్విస్తుంది ఈ అమ్మడు.తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, బెంగాలీ భాషలలో పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 20 సంవత్సరాలు కావొస్తున్నా ఇప్పటివరకూ ఈ బ్యూటీకి సరైన బ్రేక్ రాలేదు. అలాగే అటు అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, బెంగాలీ భాషలలో పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 20 సంవత్సరాలు కావొస్తున్నా ఇప్పటివరకూ ఈ బ్యూటీకి సరైన బ్రేక్ రాలేదు. అలాగే అటు అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు.తాజాగా నేవీ బ్లూ కలర్ శారీలో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ ఆకట్టుకుంటున్నాయి. సింపుల్ చీరకట్టులో.. స్టైలీష్ గా కనిపిస్తూ మెస్మరైజ్ చేస్తుంది ఈ వయ్యారి. తెలుగులో మంచి సినిమా అవకాశాలే అందుకుంది. విభిన్న పాత్రలలో కనిపించి మంచి మార్కులు కొట్టేసింది. తాజాగా నేవీ బ్లూ కలర్ శారీలో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ ఆకట్టుకుంటున్నాయి. సింపుల్ చీరకట్టులో.. స్టైలీష్ గా కనిపిస్తూ మెస్మరైజ్ చేస్తుంది ఈ వయ్యారి. తెలుగులో మంచి సినిమా అవకాశాలే అందుకుంది. విభిన్న పాత్రలలో కనిపించి మంచి మార్కులు కొట్టేసింది.కానీ ఇప్పటివరకు ఈ బ్యూటీకి సరైన బ్రేక్ మాత్రం రాలేదు. అందం, అభినయం ఉన్నప్పటికీ అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. మరోవైపు నెట్టింట గ్లామర్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తుంది. ఈ వయ్యారి. కథానాయికగా, స్పెషల్ పాటలతో అలరిస్తుంది ఈ సుందరి. కానీ ఇప్పటివరకు ఈ బ్యూటీకి సరైన బ్రేక్ మాత్రం రాలేదు. అందం, అభినయం ఉన్నప్పటికీ అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. మరోవైపు నెట్టింట గ్లామర్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తుంది. ఈ వయ్యారి. కథానాయికగా, స్పెషల్ పాటలతో అలరిస్తుంది ఈ సుందరి.

# ఫేక్ ఫోటోలపై ఓజీ హీరోయిన్ సీరియస్



ఓజీ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియాంక అరుళ్ మోహన్ తాజాగా చేదు అనుభవాన్ని ఎదుర్కొంది. ఇటీవల పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌తో కలిసి నటించిన ఓజీ చిత్రం ఘనవిజయం సాధించడంతో ఈ చెన్నై బ్యూటీకి తెలుగులో అవకాశాల పరంపర మొదలైందనుకుం టుండగానే, ఆమెకు సోషల్ మీడియా నుంచి తీవ్ర అసహనాన్ని కలిగించే షాక్ తగిలింది. ప్రియాంక మోహన్ పేరుతో ఇటీవల సోషల్ మీడియాలో కొన్ని ఫేక్ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. వాటిలో ఆమె అసభ్యంగా కనిపించడంతో కొందరు ఆ ఫోటోలు నిజమైనవిగా భావించి విమర్శలు చేశారు. బాగా తెలిసిన వారు మాత్రం ఫేక్ అని కొట్టిపారేశారు. ఈ వ్యవహారం ప్రియాంక దృష్టికి వెళ్లిన తర్వాత, ఆమె తనట్విట్టర్) అకౌంట్‌లో ఒక స్పష్టమైన మెసేజ్ పెట్టింది.ఏఐ టెక్నాలజీ ద్వారా నన్ను తప్పుగా చూపించేలా రూపొందించిన ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దయచేసి ఇలాంటి ఫేక్ ఫోటోల్ని షేర్ చేయడం మానేయండి. ఏఐను మనకు ఉపయోగపడే మంచి మార్గాల్లో వాడుకుందాం. ఇతరులను బాధ పెట్టే విధంగా వినియోగించడం తప్పు అని కామెంట్ చేసింది. ప్రియాంక స్పందనపై నెటిజన్లు కూడా పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. ఆమెకు మద్దతుగా నిలుస్తూ, ఇలాంటి ఫేక్ ఫోటోలు సృష్టించే వారికి కఠిన శిక్షలు విధించాలి అంటూ డిమాండ్ చేస్తున్నారు. "వీరికి నైతిక బాధ్యత అనే భావన లేదా?", "పబ్లిక్ ఫిగర్స్‌కి ప్రైవసీ ఉండదా?" అంటూ సోషల్ మీడియాలో వేదికగా చర్చలు జోరుగా సాగుతున్నాయి.ఈ ఘటనతో, ఏఐ టెక్నాలజీ ఉపయోగాలు మరియు దుర్వినియోగంపై మరోసారి చర్చ మొదలైంది. మహిళా సెలెబ్రిటీలను టార్గెట్ చేస్తూ డీప్‌ఫేక్ కంటెంట్ సృష్టించే ట్రెండ్ ప్రమాదకరంగా మారుతోందని వారు సూచిస్తున్నారు. ప్రస్తుతం ప్రియాంక మోహన్ తెలుగు, తమిళ చిత్రాల్లో ఓజీ విజయంతో ఆమెకు టాలీవుడ్‌లో హవా పెరిగింది. త్వరలోనే ఆమె తదుపరి సినిమా అనౌన్స్‌మెంట్ త్వరలోనే వెలువడనుంది.

# అనుపమ పరమేశ్వరన్ - ధ్రువ్ విక్రమ్ డేటింగ్ రూమర్స్ పై మరోసారి చర్చలు!



టాలెంటెడ్ మలయాళీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ ఇటీవల తమిళ సినిమాల్లో బిజీగా మారింది. ప్రేమమ్ చిత్రంతో హీరోయిన్‌గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి దాదాపు దశాబ్దం పూర్తి చేసుకున్న అనుపమ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వరుసగా అవకాశాలు అందుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకు ంది. ఆమె క్యూట్ లుక్స్, కర్లీ హెయిర్, నేచురల్ చామ్ కు భారీ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. అయితే అనుపమ నటనతో పాటు పర్సనల్ లైఫ్ గురించి కూడా అభిమానులలో పెద్ద చర్చే నడుస్తోంది. గతంలో అనుపమకి సంబంధించి పలు రిలేషన్‌షిప్ రూమర్స్ సోషల్ మీడియ ాలో హల్‌చల్ చేశాయి. ఇటీవల మరోసారి అనుపమ ప్రేమ వ్యవహారం మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. తమిళ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కుమారుడు ధ్రువ్ విక్రమ్‌తో అనుపమ పీకల్లోతు ప్రేమలో ఉందనే వార్తలు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి. అనుపమ %-% ధ్రువ్ కలసి నటించిన తాజా తమిళ చిత్రం "బైసన్", లవ్ అండ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కింది. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే ఈ జంట మధ్య మంచి ఫ్రెండ్‌షిప్ బాండింగ్ ఏర్పడిందని, అది రిలేషన్‌షిప్‌గా మారిందని కొంతమంది కామెంట్ చేస్తున్నారు. వీరిద్దరూ తరచూ కలిసి కనిపించడం, షూటింగ్ తర్వాత కూడా వీరు క్లోజ్‌గా మూవ్ అవుతుండడం, వాటికి సంబంధించి బయటకు వచ్చిన ఫోటోలు, వీడియోలు ఈ ఊహాగానాలకు మరింత బలాన్నిచ్చాయి.ఇటీవల జరిగిన బైసన్ ప్రమోషన్ ఈవెంట్ లో అనుపమను మీడియా నేరుగా ఈ విషయంపైనే ప్రశ్నించింది. ధ్రువ్‌తో డేటింగ్ చేస్తున్నారంటూ వస్తున్న వార్తలపై స్పందించాలంటూ అడిగిన ప్రశ్నకు అనుపమ మాత్రం తెలివిగా తప్పించుకుంది. రూమర్‌పై ప్రత్యక్షంగా స్పందించకుండా, ధ్రువ్ నటన, కమిట్‌మెంట్‌ను ప్రశంసిస్తూ ఓ డిప్లొమేటిక్ సమాధానం ఇచ్చింది. దీంతో ఆమె మాటల్లో క్లారిటీ లేకపోవడంతో, ఫ్యాన్స్‌లో కొత్తగా చర్చలు మొదలయ్యాయి. ఒకవైపు అభిమానులు "ఇది నిజమే కావొచ్చా?" అని ఊహించుకుంటుంటే, మరోవైపు "ప్రెస్ ముందే క్లారిటీ ఇవ్వకుండా అనుపమ తప్పించుకోవడం ఏంటి?" అని ఆశ్చర్యపోతున్నారు. అయితే అనుపమకు సంబంధించి ఇది మొదటి రూమర్ కాదు. గతంలో సహనటుడు నిఖిల్ సిద్దార్థ్, క్రికెటర్ జస్ప్రీత్ బుమ్రా వంటి వారితో అనుపమ రిలేషన్‌లో ఉందనే ప్రచారాలు సాగాయి. కాని అవి పుకార్లుగానే మిగిలిపోయాయి.



# ఏం అందం గురూ

చాలా మంది హీరోయిన్ స్టార్ డమ్ కోసం ఎంతో కష్టపడుతూ ఉంటారు. వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ దూసుకుపోతున్నారు. ఇప్పటికే టాలీవుడ్ లో చాలా మంది హీరోయిన్స్ తమ అందాలతో ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి వారిలో కళ్యాణి ప్రియదర్శన్ ఒకరు .చాలా మంది హీరోయిన్ స్టార్ డమ్ కోసం ఎంతో కష్టపడుతూ ఉంటారు. వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ దూసుకుపోతున్నారు. ఇప్పటికే టాలీవుడ్ లో చాలా మంది హీరోయిన్స్ తమ అందాలతో ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి వారిలో కళ్యాణి ప్రియదర్శన్ ఒకరు.చాలా మంది హీరోయిన్ స్టార్ డమ్ కోసం ఎంతో కష్టపడుతూ ఉంటారు. వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ దూసుకుపోతున్నారు. ఇప్పటికే టాలీవుడ్ లో చాలా మంది హీరోయిన్స్ తమ అందాలతో ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి వారిలో కళ్యాణి ప్రియదర్శన్ ఒకరు.ఈ అమ్మడు తెలుగులో సినిమాలుతగ్గించడంతో అభిమానులు కూడా చాలా ఫీల్ అవుతున్నారు. అంతే కాదు మనకు వచ్చే లవర్ కూడా ఇలానే ఉండాలి అని కుర్రాళ్ళు అంతా అనుకునేలా తన అందంతో కవ్వించింది కళ్యాణి ప్రియదర్శన్.ఈ అమ్మడు తెలుగులో సినిమాలుతగ్గించడంతో అభిమానులు కూడా చాలా ఫీల్ అవుతున్నారు. అంతే కాదు మనకు వచ్చే లవర్ కూడా ఇలానే ఉండాలి అని కుర్రాళ్ళు అంతా అనుకునేలా తన అందంతో కవ్వించింది కళ్యాణి ప్రియదర్శన్.ఈ ముద్దుగుమ్మ అక్కినేని అఖిల్ హీరోగా నటించిన హలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఈ సినిమా నిరాశపరిచింది కానీ.. కళ్యాణి తన నటనతో, అందంతో ఆకట్టుకుంది. హలో సినిమా తర్వాత సాయి ధరమ్ తేజ్ చిత్రలహరి సినిమాతో ఆకట్టుకుంది.ఈ ముద్దుగుమ్మ అక్కినేని అఖిల్ హీరోగా నటించిన హలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఈ సినిమా నిరాశపరిచింది కానీ.. కళ్యాణి తన నటనతో, అందంతో ఆకట్టుకుంది. హలో సినిమా తర్వాత సాయి ధరమ్ తేజ్ చిత్రలహరి సినిమాతో ఆకట్టుకుంది.చిత్రలహరి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత శర్వానంద్ తో రణరంగం అనే సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ప్రస్తుతం ఈ చిన్నది మలయాళంలో సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది.చిత్రలహరి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత శర్వానంద్ తో రణరంగం అనే సినిమాలో నటించింది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567